తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com

best deal

HEALTH & WEALTH

"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."

We create opportunities | 9640707117 (What's up only)

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 201 శుక్రవారం 27 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

మేము పాలకులం కాదు

ప్రజా సేవకులం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు భారీ ర్యాలీ
- రాజ్యాంగంపై మోదీ ముఠా దాడిని తిప్పికొట్టేందుకే సంవిధాన్ రక్షా మార్చ్
- బీజేపీ రాజ్యాంగంపై కుట్ర చేస్తోందని సంవిధాన్ రక్షామార్చ్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు
- మోదీ ముఠా దాడిని తిప్పికొట్టేందుకే ర్యాలీ నిర్వహించామని తెలిపారు
- రాజ్యాంగంపై కుట్ర జరుగుతోందన్న సీఎం రేవంత్‌రెడ్డి



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 26 :

మోదీ ముఠా రాజ్యాంగంపై చేస్తున్న దాడిని తిప్పికొట్టేందుకే సంవిధాన్ రక్షా ర్యాలీ నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ ముఠా నుంచి రాజ్యాంగాన్ని రక్షించేందుకే తామందరం పనిచేస్తునట్లు తెలిపారు. రాజ్యాంగంపై కుట్ర జరుగుతోందని, ఆ దాడి నుంచి కాపాడుకోవాల్సిన అవసరం మన అందరిపై ఉందన్నారు. అహింసతోనే యుద్ధం గెలవవచ్చని మహాత్మా గాంధీ నిరూపించారని సీఎం గుర్తు చేశారు. తాము పాలకులం కాదు, ప్రజాసేవకులమని అన్నారు. ప్రజలు నియమించుకునే ప్రజాసేవకులమని పునరుద్ఘాటించారు. నియంత పాలకులు ఉండలో ప్రజల కోసం పోరాడే వారు ఉండాలో ప్రజలే నిర్ణయించాలని అన్నారు.అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని గాంధీ, నెహ్రూ, పటేల్, అంబేద్కర్‌లు రాజ్యాంగం అందించారని, కొందరు అధికారం శాశ్వతం చేసుకోవాలని రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని బీజేపీని ఉద్దేశించి రేవంత్ రెడ్డి - మిగతా 2 లో

ప్రభుత్వ బడిలో సైన్స్ ఫేర్ జరిపే

స్తోమత లేదా



- బీఆర్ఎస్ నేత హరీశ్ రావు
- సిద్దిపేట జిల్లా సైన్స్ ఫేర్‌ను ప్రైవేట్ స్కూల్లో పెట్టడంపై హరీశ్ రావు అసహనం
- గత ప్రభుత్వ హయాంలో సిద్దిపేటకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని వెల్లడి
- సిద్దిపేట విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయాలని డిమాండ్



హైదరాబాద్ మరో బెంగళూరు కాకూడదు

- తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్
- ఐటీ కంపెనీల పనివేళలను మార్చాలని సూచించిన సీవీ ఆనంద్
- అన్ని ఆఫీసులకు ఒకే సమయం ఉండటంతో సైబరాబాద్‌లో రద్దీ పెరుగుతోందని వ్యాఖ్య
- కేబీఆర్ పార్క్ తరహాలో పన్-వే లూప్‌లు, ఫ్రీ లెఫ్ట్‌లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 26 :

హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో తీవ్ర ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఐటీ కంపెనీల పనివేళలు మార్చాల్సిన అవసరం ఉందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. 'సైబరాబాద్ మూవ్స్ ఇన్ 2026' సదస్సులో ఆయన మాట్లాడుతూ ఐటీ - మిగతా 2 లో

హైదరాబాద్‌లో

ముమ్మర తనిఖీలు

- బాంబు బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తం
- హైదరాబాద్ నగరానికి లష్కరే తోయిబా పేరుతో బాంబు బెదిరింపు
- 26/11 తరహా దాడులు చేస్తామంటూ ఈమెయిల్‌లో హెచ్చరిక
- కాచిగూడ రైల్వే స్టేషన్, హోటల్‌పై దాడి చేస్తామని వార్నింగ్
- రంగంలోకి దిగిన పోలీసులు.. నగరం అంతటా ముమ్మర తనిఖీలు



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 26 :

హైదరాబాద్ నగరానికి లష్కరే తోయిబా పేరుతో బాంబు బెదిరింపు ఈమెయిల్ రావడం కలకలం సృష్టించింది. 26/11 తరహాలో దాడులు చేస్తామని ఆగంతుకులు హెచ్చరించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. నగరం అంతటా భద్రతను కట్టుదిట్టం - మిగతా 2 లో

నేపాల్ వరదలో గల్లంతైన 213 మంది భారతీయులు మృతి



- ప్రకటించనున్న నేపాల్ ప్రభుత్వం
- గల్లంతైన వారి జాబితాను విడుదల చేసిన నేపాల్ విపత్తు నిర్వహణ అథారిటీ
- కుటుంబ సభ్యులకు సూచనలు జారీ చేసిన ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం

రాజ్యాంగమే పరమ

పవిత్ర గ్రంథం



- రాజ్యాంగానికి మించిన పవిత్ర గ్రంథం లేదు
- ప్రధాని భావజాలంపై 'మోదీ ఆర్కైవ్' అరుదైన వీడియో
- రాజ్యాంగమే సర్వోన్నత గ్రంథమంటూ మోదీ ఆర్కైవ్ ప్రత్యేక వీడియో
- ముప్పన్నెల జెండా గౌరవం ఎప్పటికీ తగ్గదన్న నాటి ప్రసంగం ప్రస్తావన
- నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన మోదీ సర్కార్

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 26 :

భారత ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం ఒక అమ్యూలమైన వారసత్వమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గురువారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. - మిగతా 2 లో

ఈజిప్టులో ఆయిల్ ట్యాంకర్ పేలుడు

- 31 మంది సజీవ దహనం
- ఈజిప్టు రాజధాని కైరోలో ఘటన
- ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడి పేలడంతో ప్రమాదం
- ప్రమాదంలో 27 వాహనాలు పూర్తిగా దగ్ధం
- ఘటనపై దర్యాప్తునకు ఆదేశించిన ప్రభుత్వం



కాకినాడ జిల్లాలో గల్లంతైన

మత్స్యకారులు సురక్షితం



- అందుబాటులోకి ఫోన్ సిగ్నల్స్
- కాకినాడ జిల్లాలో అదృశ్యమైన మత్స్యకారులు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు
- ఈ నెల 4న సముద్రంలో వేటకు, కాగా ఈ నెల 14 నుంచి కమ్యూనికేషన్ కట్

తొలివార్త,అమరావతి, నవంబర్ 26 :

కాకినాడ జిల్లాలో అదృశ్యమైన మత్స్యకారులు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మత్స్యకారుల ఫోన్లు సిగ్నల్స్ అందుబాటులోకి వచ్చాయని వివరించారు. కాకినాడ జిల్లా సుబ్బంపేటకి చెందిన ఏడుగురు మత్స్యకారులు ఈ నెల 4న సముద్రంలో వేటకు వెళ్లారు. కాగా ఈ నెల 14 నుంచి కమ్యూనికేషన్ కట్ అయ్యింది. ఈ నెల 19వ తేదీ నుంచి బోటుతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. మత్స్యకారుల వద్ద ఉన్న మొబైల్ ఫోన్లతో పాటు బోటులోని ట్రాన్స్‌పాండర్ కూడా స్విచ్ ఆఫ్ అయింది. దీంతో జీపీఎస్ ద్వారా కూడా వారి ఆచూకీని గుర్తించడం సాధ్యం కాలేదు. అధికారులు ఈ నెల 20వ తేదీ నుంచి మత్స్యకారులు కోసం గాలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల కోసం ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టింది.బోటు అదృశ్యమైన విషయం తెలియగానే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. - మిగతా 2 లో



శ్రీవారికి భక్తుడి

భారీ విరాళం

- తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాల విరాళం
- చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త వర్ధమాన్ జైన్ భారీ కానుక
- విరాళం విలువ సుమారు రూ. 206 కోట్లుగా అంచనా
- ఆభరణాల అప్పగింత కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు

తొలివార్త,తిరుమల, నవంబర్ 26 :

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి ఓ భక్తుడు భారీ స్థాయిలో బంగారు ఆభరణాలను విరాళంగా సమర్పించారు. - మిగతా 2 లో

ఓటు హక్కును ప్రజాస్వామ్య

ఆయుధంగా మలచుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య ఆయుధంగా మలచుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు
- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు



తొలివార్త,అమరావతి, నవంబర్ 26 :

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య ఆయుధంగా మలచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఎక్స్ వేదికగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం రోజే ఎన్నికలు రావడం శుభపరిణామమని సీఎం పేర్కొన్నారు. నచ్చిన వ్యక్తిని ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. అటు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులర్పించారు.భారత రాజ్యాంగం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి మన రాజ్యాంగం బలమైన పునాది వేసిందని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికీ ఓటు హక్కు కల్పించిందని గుర్తు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఓటును సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలే రాజ్యాంగానికి అసలైన బలమని వెల్లడించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూనే అది నిర్దేశించిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సుపరిపాలన లక్ష్యంగా అందరం కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.భారత - మిగతా 2 లో

సంపాదకీయం

కుప్పకూలిన 'కాప్'



తుర్కియేలోని అంటాల్యాలో జరిగిన కాప్ 31 (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) వాతావరణ సదస్సు ఎలాంటి ఒప్పందం కుదరకుండానే ముగిసింది. రెండువందల దేశాల ప్రతినిధుల మధ్య రెండువారాలపాటు కొనసాగిన ఈ చర్చలు శుక్రవారమే ముగియాల్సి ఉన్నా, ఏకాభిప్రాయ సాధనకోసం ఆదివారం వరకూ అంటే, దాదాపు యాభైగంటలు పొడిగించినా అంతిమంగా ఫలితం లేకపోయింది. చరిత్రలోనే అత్యంత సుదీర్ఘంగా సాగి, తుది ఒప్పందం కుదరకుండా కూలిపోయినందున దీనిని 2009 కోపెన్‌హాగన్ సదస్సుతో పోల్చుతున్నారు. ఉష్ణోగ్రతల పెరుగుదల మీద తాము అదేపనిగా హెచ్చరిస్తున్నప్పటికీ ఇలా ఎవరికీ పట్టనందుకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌కు చాలా కోపం వచ్చింది. మీకు ఈ లెక్కలు పట్టనప్పటికీ, ఆ వాస్తవాలూ, వాటి ప్రభావాలు మారిపోవు అంటూ ఆయిల్ కంపెనీలను, వాటి పక్షాన పనిచేస్తున్న గ్రూపులనూ ఆయన విమర్శించారు. బడా పొగాకు కంపెనీలతో ఈ శక్తిమంతమైన శిలాజ ఇంధన కంపెనీలను పోల్చుతూ, ఇవి సైంటిఫిక్ డేటాను వక్రీకరిస్తున్నాయని, విధాననిర్ణయాలను ఆలస్యం చేస్తూ, చర్యలను అడ్డుకుంటున్నాయని, అవన్నీ భారీగా లాభాలు ఆర్జిస్తూంటే, అవి సృష్టిస్తున్న దుష్ప్రభావాలకు ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తున్నదని వాపోయారు ఆయన.భూతాపానికి ఎనభైశాతం కారణమైన బొగ్గు, చమురు, సహజ వాయువుల వినియోగాన్ని దశలవారీగా తగ్గించాలన్న ప్రస్తావన తుదిముసాయిదాలో పూర్తిగా మాయమైపోవడం వెనుక సౌదీ అరేబియావంటి చమురు ఉత్పత్తి దేశాల ఒత్తిడే కారణమంటున్నారు. యూరోపియన్ యూనియన్, బ్రిటన్ సహా దాదాపు 130 దేశాలు దీనిపై తీవ్ర అభ్యంతరం తెలియచేశాయి. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడానికి బదులుగా, అత్యధిక ఖర్చుతో కూడుకున్న 'కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్' సాంకేతికతను ముసాయిదాలో చేర్చడం మరో ఆశ్చర్యకరమైన పరిణామం. వాతావరణంలోకి కార్బన్ డయాక్సైడ్ విడుదల కాకుండా నిలువరించే సాంకేతికత ఇది. పవర్ ప్లాంట్లు, సిమెంట్, ఉక్కు వంటి భారీ పరిశ్రమల నుండి వెలువడే కర్బన ఉద్గారాలను సేకరించి, వివిధ రూపాల్లోకి మార్చి తిరిగి ఉపయోగించడమో, నిల్వచేయడమో ఈ విధానం ఉద్దేశం. మరో విధంగా చెప్పుకోవాలంటే, శిలాజ ఇంధనాల ఉత్పత్తికి చమురు కంపెనీలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ, మరోపక్క వాతావరణంలోకి చిమ్ముతున్న విషాన్ని ఒడిసిపట్టే ప్రక్రియకు పెద్దపీట వేయడమన్నమాట. శిలాజ ఇంధనాల వినియోగాన్ని దశలవారీగా నిలిపివేయాలన్న హామీని ఒప్పందంలో చేర్చడాన్ని రష్యా ఎందుకు వ్యతిరేకించిందో, అదేపనిగా పట్టుబడుతున్న యూరోపియన్ యూనియన్‌ను ఎందుకు విమర్శించిందో తెలియనిదేమీ కాదు. ముసాయిదాలో శిలాజ ఇంధనాల ప్రస్తావన లేకుండా పోవడం వెనుక చమురు ఉత్పత్తి దేశాలున్నాయని రష్యాను ఈయూ తిట్టిపోసింది. సాంకేతిక పరిజ్ఞానం మీద అతిగా ఆధారపడే విధానాన్ని ముందుకు నెట్టి, చమురు, గ్యాస్ ఉత్పత్తికి ఏ ఆటంకాలు లేకుండా సదరు దేశాలు చేసుకున్నాయని దాని ఆరోపణ. వాతావరణ మార్పులు ఇంత భయానకంగా ఉన్నప్పుడు కూడా శిలాజ ఇంధనాల ప్రస్తావన చేయడానికి కూడా ఆయా దేశాలకు మనసొప్పకపోవడం, అన్ని దేశాలు ఏకతాటిపైకి రాకపోవడం విషాదం.వాతావరణ మార్పుల వల్ల తీవ్రంగా నష్టపోతున్న పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక సాయం అందించే విషయంలోనూ ధనికదేశాలు స్పష్టమైన హామీ ఇవ్వలేదు. ముసాయిదాలో ప్రతిపాదించిన 120 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని కూడా చివరకు తొలగించివేయడం ఆఫ్రికా ఇత్యాది అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆగ్రహం తెప్పించింది. అడాప్టేషన్ నిధుల విషయంలో గత సదస్సులో ఇచ్చిన హామీలకు ఈసారి కచ్చితమైన కాలపరిమితి, కార్యాచరణ ప్రణాళిక సిద్ధమవుతాయని ఈ దేశాలు ఆశపడ్డాయి. అలాగే, కాప్ 28లో శిలాజ ఇంధనాల తగ్గింపు సంకల్పం కూడా ఈ మారు పట్టాలెక్కి పరుగులు తీస్తుందని అనుకున్నందువల్లనే దీనిని పర్యావరణ ప్రేమికులు 'ఇంప్లిమెంటేషన్ కాప్'గా అభివర్ణించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ప్రత్యక్షంగా అనుభవిస్తున్న రోజులివి. తీవ్రమైన ఎండలు, భీకరమైన వరదలు, విపరీతమైన చలి ఇత్యాది ప్రభావాలను ప్రపంచం చవిచూస్తోంది. ఈ కష్టకాలంలోనైనా దేశాలన్నీ ఏకమై కఠిన నిర్ణయాలు తీసుకుంటాయని పర్యావరణవేత్తలు నమ్మారు. అందుకు భిన్నంగా రెండు ప్రధాన యుద్ధాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు దేశాల మధ్య ఐక్యతను దెబ్బతీశాయి, కొన్ని దేశాల వీటో బెదిరింపుల మధ్య మొత్తం సదస్సే కుప్పకూలింది. వచ్చే ఏడాది ఆఫ్రికాలో జరగబో తున్న కాప్--32 సదస్సు లోనైనా అడుగు ముందుకు పడుతుందని ఆశించాలి.

ఓటు హక్కును ప్రజాస్వామ్య ఆయుధంగా మలచుకోవాలి

మొదటిపేజీ తరువాయి - ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే బలమైన పునాది అని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎక్స్ వేదికగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన అభివర్ణించారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలే దేశానికి దిశానిర్దేశం చేస్తాయని స్పష్టం చేశారు. న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తో పాటు రాజ్యాంగ నిర్మాతలందరికీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఘనంగా నివాళులర్పించారు.

శ్రీవారికి భక్తుడి భారీ విరాళం

మొదటిపేజీ తరువాయి - చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త వర్ధమాన్ జైన్, సుమారు రూ. 206 కోట్ల విలువైన 121 కిలోల స్వర్ణాభరణాలను శ్రీవారికి కానుకగా అందించారు. నేడు తిరుమలలో జరిగిన ఈ చారిత్రాత్మక అప్పగింత కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు.ఈ విరాళం వివరాలను పరిశీలిస్తే, 106 కిలోల బంగారంతో స్వామివారి అలంకరణ కోసం వజ్రాలు, రత్నాలు పొదిగిన పాదకవచాలు, కౌస్తుభం, నాగాభరణాలు వంటివి ఉన్నాయి. మిగిలిన 15 కిలోల బంగారంతో పద్మావతి అమ్మవారికి బంగారు వస్త్రాన్ని రూపొందించారు. సీఎం చంద్రబాబు సమక్షంలోనే టీటీడీ అధికారులకు వర్ధమాన్ జైన్ ఈ ఆభరణాలను అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. భక్తుడి విరాళం ఒక చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. తరతరాలుగా భక్తులు స్వామివారిపై చూపిస్తున్న అచంచల భక్తికి, విశ్వాసానికి ఈ కానుక నిదర్శనమని అన్నారు. తిరుమలలో లభించే దివ్యానుభూతి ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. అనంతరం చంద్రబాబు తన అర్ధాంగి భూవనేశ్వరితో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు.

కాకినాడ జిల్లాలో గల్లంతైన మత్స్యకారులు సురక్షితం

మొదటిపేజీ తరువాయి - మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి భారీ స్థాయిలో గాలింపు చర్యలు చేపట్టింది. కాకినాడ, చెన్నై, ఒడిశా కోస్ట్‌గార్డ్ అధికారుల సమన్వయంతో సముద్రంలో గాలింపు ముమ్మరంగా కొనసాగుతోంది. భారత నౌకాదళం (నేవీ), కోస్ట్‌గార్డ్ బృందాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. భారత కోస్ట్‌గార్డ్‌కు చెందిన నౌకలు, హెలికాప్టర్లు పారాదీప్ తీర ప్రాంతమంతా జల్లెడ పట్టాయి.

హైదరాబాద్ మరో బెంగళూరు కాకూడదు



మొదటిపేజీ తరువాయి - కారిడార్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పలు కీలక సూచనలు చేశారు.అన్ని కంపెనీలకు ఒకే సమయంలో పనివేళలు ఉండటం వల్లే సైబరాబాద్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పరిధిలో ట్రాఫిక్ ఒత్తిడి తీవ్రంగా ఉంటోందని డీజీపీ తెలిపారు. సైబరాబాద్‌లో వీధుల అనుసంధానం సరిగ్గా లేదని, వర్షం పడితే వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లోనే చిక్కుకుపోతున్నారని ఆయన వివరించారు. ఇప్పటి నుంచే తగిన చర్యలు చేపట్టకపోతే హైదరాబాద్ కూడా బెంగళూరు తరహా ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగులు సొంత వాహనాల కంటే ప్రజా రవాణాను ఎక్కువగా వినియోగించుకోవాలని కోరారు.ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం జూబ్లీహిల్స్, కేబీఆర్ పార్క్ తరహాలో వన్-వే లూప్‌లు, ఫ్రీ లెఫ్ట్‌లు, యూ-టర్న్‌లు తీసుకురావాలని డీజీపీ ప్రతిపాదించారు. ఐటీ ఉద్యోగుల ప్రయాణాల కోసం ప్రత్యేక క్యారేజ్ వే, కౌంటర్-ఫ్లో బస్ లేన్లను పరిశీలించవచ్చని పేర్కొన్నారు. మియాపూర్ వంటి ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ వేగవంతం చేయాలని, కంపెనీల భాగస్వామ్యంతో ఫ్లైఓవర్లు నిర్మించాలని సూచించారు. కొత్త ట్రాఫిక్ నిబంధనలు అమలు చేసినప్పుడు తొలి 2-3 రోజులు ప్రజల నుంచి వచ్చే విమర్శలకు పోలీసులు భయపడకుండా, సమస్య పరిష్కారం కోసం ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు.

రాజ్యాంగమే పరమ పవిత్ర గ్రంథం

మొదటిపేజీ తరువాయి - డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తో పాటు రాజ్యాంగ పరిషత్ సభ్యులకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్య సాధనలో రాజ్యాంగం నిరంతరం మార్గనిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగ పరిషత్‌లో భాగస్వాములైన మహనీయులందరికీ గౌరవపూర్వకంగా నమస్కరిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. వారు అందించిన రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యానికి అమూల్యమైన వారసత్వమని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకోవడంతో పాటు, అందులో పొందుపరిచిన విలువలను మరింత బలోపేతం చేయాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటించేందుకు ఈ రోజు ఒక అవకాశమని మోదీ పేర్కొన్నారు.భారత రాజ్యాంగం అసాధారణమైనదని, సామాన్య కుటుంబంలో పుట్టిన తనలాంటి వ్యక్తికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకత్వం వహించే అవకాశం కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కోట్లాది మంది భారతీయుల జీవితాల్లో రాజ్యాంగం అంతర్భాగమని పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గురువారం పలు పత్రికల్లో ప్రచురితమైన తన వ్యాసంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచిన గత పాలకులపై విమర్శలు గుప్పించడంతో పాటు, తమ ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణలను ప్రస్తావించారు "చిన్నతనంలో నేను ఎదుర్కొన్న పేదరికం, సాధారణ కుటుంబ పరిస్థితులు, నిత్యజీవితంలో ఎదురైన ఇబ్బందులను గుర్తుచేసుకుంటే రాజ్యాంగం పట్ల కృతజ్ఞతాభావం కలుగుతుంది. ఎలాంటి ప్రత్యేక



హక్కులు, కుటుంబ నేపథ్య ప్రయోజనాలు లేని సాధారణ కుటుంబంలో పుట్టిన బిడ్డ ఒకరోజు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి సేవ చేసే బాధ్యతను చేపట్టడం రాజ్యాంగ గొప్పతనానికి నిదర్శనం. భిన్న మతాలు, భాషలు, సంప్రదాయాలు, ఆలోచనా విధానాలు కలిగిన భారత్‌లో రాజ్యాంగం పార్లమెంటు, న్యాయస్థానాలకే పరిమితం కాకుండా ప్రజలందరి జీవితాల్లో ప్రతిధ్వనించాలి. ముఖ్యంగా యువతలో రాజ్యాంగంపై అవగాహన పెంచడం, ప్రజల సామూహిక చైతన్యంలో దాని ప్రాధాన్యాన్ని మరింతగా పెంపొందించడం తమ ప్రభుత్వ లక్ష్యం. ఈ ఉద్దేశంతోనే నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తో పాటు రాజ్యాంగ పరిషత్ సభ్యుల సేవలను స్మరించుకోవాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో దేశ నాగరికతా సంపద, సంప్రదాయాల నుంచి విస్తృతంగా స్ఫూర్తి పొందారు. రాజ్యాంగ నిపుణుడు గ్రాన్‌విల్ ఆస్టిన్ భారత రాజ్యాంగాన్ని ప్రధానంగా ఒక సామాజిక పత్రంగా అభివర్ణించారు. సామాజిక, ఆర్థిక న్యాయం సాధించాలనే ఆకాంక్ష రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉంది. ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం దాదాపు 50 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారు. తరతరాలుగా పేదరికంలో మగ్గిన కుటుంబాలు ఇప్పుడు తమ పిల్లల భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుంటున్నాయన్న నరేంద్ర మోదీ.రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్నవారే గతంలో దాన్ని బలహీనపరిచారని మోదీ విమర్శించారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు దేశాన్ని పాలించే అవకాశం పొందినవారే ఇలా వ్యవహరించారని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 1951లో చేసిన తొలి రాజ్యాంగ సవరణకు ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతున్నాయని గుర్తుచేశారు. దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికలకు కొన్ని నెలల ముందు, ప్రజలచే నేరుగా ఎన్నిక కాని ప్రభుత్వం తాత్కాలిక పార్లమెంటులో తన మెజారిటీని ఉపయోగించి ప్రాథమిక స్వేచ్ఛలపై పరిమితులు విధించిందని ఆరోపించారు. అత్యవసర పరిస్థితుల సమయంలో చేసిన 42వ రాజ్యాంగ సవరణ న్యాయ సమీక్ష అధికారాలను కుదించి, వ్యవస్థల మధ్య అధికార సమతౌల్యాన్ని మార్చిందన్నారు. అధికార దాహంతో వ్యవహరించే నాయకత్వం ఎలాంటి చర్యలకు పాల్పడగలదో తెలుసుకోవడానికి 38, 39వ రాజ్యాంగ సవరణలను యువత అధ్యయనం చేయాలని సూచించారు.

హైదరాబాద్‌లో ముమ్మర తనిఖీలు

మొదటిపేజీ తరువాయి - చేసి, పలు కీలక ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.ఈ నెల 18న జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంలో లష్కరే కమాండర్ లతీఫ్ భట్ హత్యకు ప్రతీకారంగా ఈ దాడులు ఉంటాయని 21న పంపిన ఈమెయిల్‌లో పేర్కొన్నారు. ముఖ్యంగా కాచిగూడ రైల్వే స్టేషన్, హోటల్ టూరిస్ట్ ప్లాజాలను లక్ష్యంగా చేసుకుని భారీ ప్రాణనష్టం కలిగిస్తామని హెచ్చరించారు.ఈ హెచ్చరికల నేపథ్యంలో బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్‌లు రంగంలోకి దిగాయి. మెయిల్‌లో పేర్కొన్న ప్రదేశాలతో పాటు ఇతర రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, హోటళ్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో యాంటీ-సాబోటేజ్ తనిఖీలు నిర్వహించారు. అయితే, ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదు. అనుమానిత వ్యక్తులు, వాహనాలు, వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టారు.డిస్పోజబుల్ ఈమెయిల్ అడ్రస్, విదేశీ వీపీఎన్ సర్వర్ ఉపయోగించి ఈ మెయిల్ పంపినట్లు సైబరాబాద్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఇది ఎవరో ఆకతాయిల పని అయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నప్పటికీ, భద్రతాపరంగా ఎలాంటి అలసత్వం ప్రదర్శించడం లేదు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, వదంతులను నమ్మవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఏదైనా అనుమానాస్పద వస్తువు లేదా వ్యక్తి కనిపిస్తే వెంటనే 112 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

నేపాల్ వరదలో గల్లంతైన 213 మంది భారతీయులు మృతి

మొదటిపేజీ తరువాయి - నేపాల్‌లో ఈ ఏడాది ఆగస్టు 26న సంభవించిన భయానక వరదల్లో గల్లంతైన 213 మంది భారతీయులను మరణించినట్లుగా అధికారికంగా ప్రకటించేందుకు నేపాల్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా, గల్లంతైన వారి జాబితాను విడుదల చేసి, వారి కుటుంబ సభ్యుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తోంది. ఈ నేపథ్యంలో కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయం గల్లంతైన భారతీయుల కుటుంబాలకు కీలక సూచనలు జారీ చేసింది.నేపాల్ జాతీయ విపత్తు నష్ట నివారణ, నిర్వహణ అథారిటీ గల్లంతైన 213 మంది భారతీయ పౌరుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు, మార్పులు లేదా చేర్పులు ఉంటే డిసెంబర్ 2వ తేదీలోగా తెలియజేయాలని కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయం కోరింది. కుటుంబ సభ్యులు ఈ గడువులోగా తమ అభ్యంతరాలను సమర్పించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత, నేపాల్ ప్రభుత్వం తుది జాబితాను ఖరారు చేసి, గల్లంతైన వారిని మరణించినట్లుగా అధికారికంగా ప్రకటిస్తుందని రాయబార కార్యాలయం వివరించింది. ఈ ప్రకటన వెలువడిన అనంతరం, మరణ ధ్రువీకరణ పత్రాలను నేపాల్‌లోని సంబంధిత స్థానిక అధికారుల నుంచి పొందే ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపింది. ఈ క్రమంలో కుటుంబ సభ్యుల నుంచి అదనపు సమాచారం, పత్రాలు అవసరం కావొచ్చని, తదుపరి అప్‌డేట్స్‌ను త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది.ఈ ఏడాది ఆగస్టులో వచ్చిన వరదల కారణంగా 1,400 మందికి పైగా మరణించగా, విదేశీయులతో సహా 5,000 మందికి పైగా గల్లంతయ్యారు. భోటెకోశి, త్రిశూలి నదీ తీరాల్లో సుమారు డజను జలవిద్యుత్ ప్రాజెక్టులు సహా భారీగా మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. ఇంతకాలంగా గల్లంతైన వారిని, చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసిన అనంతరం మరణించినట్లుగా ప్రకటించాలని నేపాల్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా 12 దేశాలకు చెందిన దౌత్య కార్యాలయాల ద్వారా 452 మంది విదేశీయుల వివరాలు అందాయి. వీరిలో అత్యధికంగా 213 మంది భారతీయులు ఉండగా, 85 మంది చైనీయులు, 69 మంది అమెరికన్లు, 32 మంది బ్రిటిష్ జాతీయులు, 27 మంది కెనడియన్లు కూడా ఉన్నారు.

ఈజిప్టులో ఆయిల్ ట్యాంకర్ పేలుడు

మొదటిపేజీ తరువాయి - ఈజిప్ట రాజధాని కైరోలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. చమురు ట్యాంకర్ బోల్తా పడి పేలిపోవడంతో సుమారు 31 మంది సజీవ దహనమయ్యారు. మరో 21 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటనతో కైరో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.వివరాల్లోకి వెళితే.. బుధవారం సాయంత్రం కైరోలోని అత్యంత రద్దీగా ఉండే రింగ్ రోడ్డుపై పెట్రోలియం ఉత్పత్తులను తరలిస్తున్న ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. అనంతరం భారీ పేలుడు సంభవించి మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. ఆ మంటలు క్షణాల్లో సమీపంలోని వాహనాలకు వ్యాపించడంతో పెను విషాదం నెలకొంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదంలో సుమారు 27 కార్లు సహా ఇతర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే 39 అంబులెన్సులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోవడంతో, మృతులను గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ అధికారులను ఆదేశించారు.ఈ దుర్ఘటనపై ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి, ప్రధాని మొస్తఫా మద్బౌలీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రుల చికిత్సకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని ప్రధాని ప్రకటించారు. ప్రస్తుతం అధికారులు మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చి, రహదారిపై రాకపోకలను పునరుద్ధరించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు.

ప్రభుత్వ బడిలో సైన్స్ ఫేర్ జరిపే స్తోమత లేదా



మొదటిపేజీ తరువాయి - సిద్దిపేట జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫేర్) నిర్వహణ వేదిక ఎంపికపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాల్సిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో ఏర్పాటు చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు.కనీసం ప్రభుత్వ పాఠశాలలో జరిపే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో జరిపే స్తోమత కూడా ప్రభుత్వానికి లేదా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో సైన్స్ ఫేర్ లో సిద్దిపేటకు జాతీయ స్థాయి అవార్డులు తెచ్చుకున్నామని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రదర్శనల పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆయన విమర్శించారు.సిద్దిపేటపై వివక్షతోనే ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. సైన్స్ ఫేర్ అంశంతో పాటు విద్యార్థుల సంక్షేమ పథకాల అమలులోనూ అలసత్వం కనిపిస్తోందన్నారు. విద్యార్థులకు అందించాల్సిన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని సిద్దిపేటలో ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం సగం పూర్తవుతున్నప్పటికీ విద్యార్థులకు కేవలం ఒక్క జత యూనిఫాం మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. విద్యార్థులకు వెంటనే మిగిలిన యూనిఫాంలను పంపిణీ చేయాలని, బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని వెంటనే పూర్తిస్థాయిలో ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

మేము పాలకులం కాదు.. ప్రజా సేవకులం

మొదటిపేజీ తరువాయి - విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించాలని, సమాన అవకాశాలను అందించాలని 1885లో కాంగ్రెస్ ఏర్పడిందన్న ఆయన ఎందరో తమ ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని మనకు అందించారని గుర్తు చేశారు.బీజేపీ నాయకులు గతంలో పేదలు, మహిళలకు ఓటు హక్కు వద్దని వాదించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ మాత్రం అందరికీ ఓటు హక్కు కల్పించారని గుర్తు చేశారు. కుల, మత బేధాలు, తప్పుడు హామీలతో రెండో సారి, మూడోసారి అధికారంలోకి మోదీ వచ్చారని ఇప్పుడు ఓట్ల తొలగింపు ద్వారా నాలుగోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని మండిపడ్డారు. మోదీ, అమిత్ షా, అదానీ, అంబానీ దుష్ట చతుష్టయం కలిసి దేశంపై కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలకు చెందిన 13 కోట్ల ఓట్లు తొలగించారన్న సీఎం మరో 7 కోట్ల ఓట్ల తొలగింపునకు బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 90 ఎమ్మెల్యే, 15 ఎంపీ సీట్లను గెలిపించాలన్నారు."మోదీ ముఖా రాజ్యాంగంపై చేస్తున్న దాడిని మనం తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. ఈ దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించడానికి ఎందరో వీరులు ప్రాణ త్యాగాలు చేశారు. 1885లోనే భారత దేశానికి స్వేచ్ఛను అందించడానికి కాంగ్రెస్ పార్టీ ఏర్పడింది. రాజ్యాంగాన్ని తయారుచేసే క్రమంలో ఓటు హక్కు అంశం చర్చకు వచ్చినప్పుడు ఓటు హక్కు అనేది పెత్తందారులకు, కొద్ది మంది శ్రీమంతులకే ఉండాలని ఆనాడు బీజేపీ అధినాయకత్వం వాదించింది. ఆ దశలోనే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేదలకు, సామాన్యులకు అందరికీ ఓటు హక్కు కల్పిస్తూ, ఇదే నా జాతికి ఇచ్చే గౌరవం అని చెప్పారు" -రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిఅంతకుముందు ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్డు ఇందిరా గాంధీ విగ్రహం వరకు సంవిధాన రక్షామార్చ్‌లో భాగంగా కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర చేశారు. టీపీసీ చీఫ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.బీజేపీ ఎన్ని కౌంటర్ ర్యాలీలు చేసినా ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉంటారని టీపీసీసీ మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ర్యాలీలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే బీజేపీ కౌంటర్ ర్యాలీలు నిర్వహిస్తోందని కరీంనగర్‌లో నితిన్ నబీన్ చేసిన యాత్రనుద్దేశించి విమర్శించారు. మోదీ పాలనలో రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నాయని ఆరోపించిన ఆయన సీబీఐ,



ఈడీతో పాటు ఎన్నికల కమిషన్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తన జేబు సంస్థలుగా మార్చుకుందని విమ

బి. రెడ్డి అనసూర్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి జిల్లా నవంబర్ 26 (తొలి వార్త) కొత్తగూడెం పట్టణ కేంద్రంలోనీ రామ్ నగర్ కి చెందిన సీనియర్ సిటిజన్ నాయకురాలు, రామ్ నగర్ కాలనీ ఏర్పాటు అయినప్పటి నుండి అక్కడే నివాసముంటున్న బి. రెడ్డి అనసూర్య, అనారోగ్య కారణంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వారి నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి వారి పెద్ద కుమారుడు రిటైర్డ్ మేనేజర్ బి రెడ్డి వెంకటేశ్వర్లు చిన్న కుమారుడు సుధాకర్,ల కుటుంబాలను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాంబశివరావు,మాట్లాడుతూ,స్వర్గీయ బి రెడ్డి రాములు కుటుంబంతో తనకు ఉన్న సంబంధం, అనుబంధం గత 30 సంవత్సరాలదని తెలిపారు. వీరి కుటుంబం ఎప్పుడూ తనను ఆదరించేదని, అనసూర్య మరణం తనకు,ఎంతోబాధ కలిగిందని, మన మధ్యలో ఆమె లేని లోటు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు వాసిరెడ్డి శేషగిరిరావు స్థానిక రామ్ నగర్ నివాసులు అడిషనల్ ట్రెజరీ ఆఫీసర్ ప్రసన్న కుమార్ బండి నర్సయ్య, గోవింద్ శ్రీనివాస్ భాగం మాధవరావు అబ్బాస్, కుంజ గోపి సొప్పరి రాజేశ్వరరావ గుండ్ల రవి గోవిందు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొని

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

మాల జేఏసీ కన్వీనర్ చెట్టి సురేష్, ప్రజా సంఘాల నాయకులు



అశ్వాపురం నవంబర్ 26 (తొలి వార్త) మండల కేంద్రంలో ప్రధాన సెంటర్ కూడలిలో గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారత రాజ్యాంగ దినోత్సవం, వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రజా సంఘాల నాయకులు. సందర్భంగా మాల సంఘాల జేఏసీ పినపాక నియోజకవర్గ కన్వీనర్ చెట్టి సురేష్ మాట్లాడుతూ,1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడిన చారిత్రాత్మక రోజును ప్రతి భారతీయుడు గర్వంగా గుర్తుంచుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశంలోని ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కల్పించే గొప్ప రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు మరియు,అవకాశాలను,కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.రాజ్యాంగం కేవలం పుస్తకానికే పరిమితం కాకుండా ప్రతి పౌరుడి జీవితంలో ఆచరణలోకి రావాలని, కులవివక్ష లేని సమానత్వ సమాజ నిర్మాణమే అంబేద్కర్ గారి ఆశయమని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జూపల్లి ధ్రువకుమార్ మేకల భాస్కర్ చెట్టి మనోజ్ కుమార్ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నయీమ్.మురళి.బబుల్ వెంకటేశ్వర్లు.మడిపల్లి రమేష్ దాసరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చామంచుల వారి కళ్యాణ మహోత్సవంలో

పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన

జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



భద్రాద్రి జిల్లా నవంబర్ 26(తొలి వార్త) అశ్వాపురం మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో చామంచుల నరసయ్య శ్రీమతి వెంకటరమణ దంపతుల కుమార్తె సాయి లహరి -- కిరణ్ వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథిలుగా అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి,రమేష్ ఆవుల రవి పలువురు నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని వారు ఆకాంక్షించారు. వివాహ కుటుంబ సభ్యులకు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, బచ్చు వెంకటరమణ, చెంచల రాము, నకిరేకంటి సావిత్రి, చేబ్రోలు ఏసు, పార్వతి, గొర్రుముచ్చు ఏకాంబరం, జీనుగు రాము, కర్రి భువన్ సంతోష్, నకిరేకంటి ప్రవీణ్ కుమార్, బొమ్మిడి పాపారావు,గొర్రె ముచ్చు శివరామ్,మల్లాది సాంబశివరావు, చామంచుల సాయి, భాస్కర్, కర్రి కిషోర్, రాచకొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 9లోగా ఉద్యమకారులకు

న్యాయం చేయాలి డాక్టర్ కె వి కృష్ణారావు.

కేకే కమిటీ సిఫార్సులు అమలు చేయాలి లేకుంటే డిసెంబర్ 10న సీఎం నివాసం ముట్టడి .



ఖమ్మం డిసెంబర్ 26 తొలి వార్త. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు విమర్శించారు. సోనియా గాంధీ జన్మదినమైన డిసెంబర్ 9న 2026 లోగా కేకే కమిటీ సిఫార్సులను అమలు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రత్యేక వెబ్సైట్ ఏర్పాటు చేసి ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించాలని కోరారు. కేవలం హామీలు ప్రకటనలతో కాలయాపన చేయకుండా అర్హులైన ఉద్యమకారులకు గుర్తింపు గౌరవం కల్పించాలని స్పష్టం చేశారు. డిసెంబర్ 9లోగా డిమాండ్లు నెరవేరిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేస్తామని లేనిపక్షంలో డిసెంబర్ 10న సీఎం నివాసాన్ని ముట్టడించి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని డాక్టర్ కె వి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు అలుపెరగని పోరాటం చేసి లాఠీ దెబ్బలు తిరి కేసులు ఎదుర్కొని జైలుకు వెళ్లి ఉద్యోగాలు, కుటుంబాలు వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి ఉద్యమించిన తెలంగాణ ఉద్యమకారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యపు వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు ఇంకా గుర్తింపు కోసం రోడ్లపైకి ఎక్కాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు అధికారంలోకి రావటానికి ఉపయోగపడతాయి కానీ వారికి న్యాయం చేయటానికి మాత్రం ప్రభుత్వానికి సమయం లేదా అని ప్రశ్నించారు. మాటలు వద్దు జీవోలు కావాలి, హామీలు వద్దు అమలు కావాలి అని డిమాండ్ చేశారు.

మహిళను లైంగికంగా వేధించిన జిల్లా డీపీఆర్ఓ పై కఠిన చర్యలు తీసుకోవాలి

మండల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు

సర్పంచ్ ఏనిక ఉషారాణి డిమాండ్



అశ్వాపురం నవంబర్ 26 (తొలి వార్త) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అధికారి (డీపీఆర్ఓ) పై వచ్చిన మహిళ పై లైంగిక వేధింపుల ఆరోపణలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, అతనిపై తక్షణమే మహిళల వేధింపుల చట్టం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చింతిర్యాల, గ్రామ పంచాయతీ, సర్పంచ్ ఎనిక ఉషారాణి డిమాండ్, చేశారు. ఈ మేరకు గురువారం ఆమె విలేకరులతో ఈ సందర్భంగా ఏనిక, ఉషారాణి మాట్లాడుతూ...బాధ్యతాయుతమైన జిల్లా స్థాయి అధికారి, మహిళల,పట్ల వేధింపులకు పాల్పడటం అత్యంత విచారకరమని, మహిళతో ఫోన్లో అసభ్యంగా మాట్లాడడం జిల్లా డిపిఆర్ఓ అధికారి, తీరు సరైన పద్ధతి కాదని,ఇది సమాజానికి తలవంపులు తెచ్చే చర్య అని, సర్పంచ్ ఉషారాణి మండిపడ్డారు. తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ జీవనోపాధి పొందుతున్న నిరుపేద మహిళా కళాకారిణి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, వాంఛలు తీర్చుకోవాలనే ఉద్దేశంతో లైంగిక వేధింపులకు గురిచేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని అన్నారు. డీపీఆర్ఓపై కేవలం లైంగిక వేధింపుల ఆరోపణలే కాకుండా,అక్రమంగా జిల్లా డిపిఆర్ఓ అధికారి లంచాలు డిమాండ్ చేసినట్లు,కూడా, ఆరోపణలు, వెల్లువెత్తుతున్నాయని, ఎనిక ఉషారాణి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు తక్షణమే స్పందించి జిల్లా అధికారి అక్రమ సంపాదనపై లోతైన విచారణ జరిపి, అవినీతిని వెలికితీయాలని డిమాండ్, సర్పంచ్,ఉషారాణి, చేశారు.ఆ రోపణలు ఎదుర్కొంటున్న అధికారిని తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేయాలని, బాధిత మహిళకు న్యాయం చేసి రక్షణ కల్పించాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఉషారాణి విజ్ఞప్తి చేశారు. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా జిల్లా శాఖ ప్రభుత్వాధికారులు స్పందించి మాహిళాలకు రక్షణ కల్పించాలని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఎనిక ఉషారాణి స్పష్టం చేశారు.

మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్ కురం రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



భద్రాద్రి జిల్లా నవంబర్ 26 (తొలి వార్త) భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం మణుగూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి గొప్ప విలువలను అందించిందని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగాలని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం దేశ ఐక్యతకు, సమగ్రతకు, సామాజిక న్యాయానికి బలమైన పునాది అని, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు అందించడంతో పాటు రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తుచేశారు.రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పొలమూరి రాజు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బానోతు లక్ష్మణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాయం సూరయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు రహీం పాషా, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ పొడుతూరి రవి, ఏఎంసీ డైరెక్టర్ పాల్వంచ శ్రీను, బల్లెం సురేష్, సర్పంచులు మాధవరావు, జగిడి ప్రసాద్, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, కృష్ణవేణి, పట్టణ కాంగ్రెస్ నాయకులు బెన్ని ఏలీయా, గనిబోయిన నాగేశ్వరరావు, పొడుతూరి నానాజీ, ఉప్పు నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

5 లక్షలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఎన్రోల్మెంట్ ప్రారంభించిన

గ్రామ సర్పంచ్ ఎట్టి నరేష్



అశ్వాపురం నవంబర్ 26 (తొలి వార్త) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి కుటుంబంలో ఒక్కరికి,భరోసా, కల్పిస్తూ, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిరమ్మ కుటుంబ 5,లక్షలు జీవిత బీమా పథకం"పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే తెలంగాణ ఎస్టి సంక్షేమ శాఖ కమిటీ చైర్మన్, పాయం వెంకటేశ్వర్లు,ఆదేశాలతో, గురువారం అశ్వాపురం మండల పరిధిలోని తుమ్మల చెరువు గ్రామపంచాయతీ కార్యాలయం నందు స్థానిక సర్పంచ్ ఎట్టి నరేష్ అధ్యక్షతన (ప్రతి కుటుంబానికి ఒకరికి ఒక ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా 5 లక్షలు భరోసా) పథకం ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎట్టి నరేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, ఆయన మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు, కుటుంబంలో ఎవరైనా పెద్దదిక్కు కోల్పోతే ఆకుటుంబానికి ఆర్థిక భద్రత, ఆ కుటుంబానికి భరోసా కల్పించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ బీమా పథకాన్ని తీసుకువచ్చిందని, సర్పంచ్ ఎట్టి నరేష్ పేర్కొన్నారు. కుటుంబంలో ఎవరికైనా అనుకోని ప్రమాదాలు లేదా అకాల మరణాలు సంభవించినప్పుడు ఆ కుటుంబాలు రోడ్డున పడకుండా ఈ బీమా పథకం అండగా నిలుస్తుందని,సర్పంచ్ ఎట్టి నరేష్ తెలిపారు. తుమ్మలచెరువు,గ్రామపంచాయతీ లోనీ,ప్రజలు అర్హులైన,కుటుంబాలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ కుటుంబ వివరాలను నమోదు (ఎన్రోల్మెంట్) చేసుకోవాలని, సర్పంచ్ ఎట్టి నరేష్ కోరారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా,ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి గడపకు చేర్చడమే తమ లక్ష్యమని సర్పంచ్ నరేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ దినేష్ కుమార్,మాజీ సర్పంచ్ వంక సత్యనారాయణ గ్రామ వార్డు మెంబర్లు చాప ముత్తయ్య పిసోడి నరసింహారావు, భద్రాచలం పిసా మొబిలైజర్ కమిటీ సభ్యులు సోడె రమేష్, కోరెం బాబు,పాయం సారయ్య, సోయం చందర్రావు,తాటి వెంకటేశ్వర్లు, పాయం జంపన్న మెస్స రమేష్, కొడెమి వీరస్వామి, పైదా ముత్తయ్య పైదా శ్రీను మరియు పంచాయతీ సిబ్బంది మెస్సా నరసింహారావు,వంక మధు, కొమరం రవి తాటి నరసింహారావు, అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన ఆదివాసీ అక్క చెల్లెల్లు

శివ నాగస్వామి రూ.10,000 ఆర్థిక సహాయం వారికి అందజేత



దుమ్ముగూడెం, నవంబర్ 26 (తొలి వార్త) భద్రాచలం నియోజకవర్గం లోని దుమ్ముగూడెం మండలం, చింతగుప్ప గ్రామానికి చెందిన పొడియం ముత్తయ్య రామమ్మ దంపతుల, ఇద్దరు కుమార్తెలు ఆదివాసీ ఆడబిడ్డలు అక్కాచెల్లెళ్లు పొడియం సుగుణ (అండర్-17), పొడియం అనూష (అండర్-14) వారు ఇరువురు ప్రతిష్టాత్మకమైన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. అత్యంత పేద వ్యవసాయ ఆధారిత ఆదివాసీ, కుటుంబానికి చెందిన ఆదివాసి ఇద్దరు బాలికలు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు గ్వాలియర్ (మధ్యప్రదేశ్), సుందర్గఢ్ (ఒడిశా)లకు ప్రయాణించాల్సి ఉంది.ఇందుకు అవసరమైన స్పోర్ట్స్ షూస్, క్రీడా దుస్తులు, ప్రయాణ ఖర్చుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ చిన్న అరుణాచలం ట్రస్ట్ వ్యవస్థాపకులు శివ నాగస్వామి స్పందించి రిరూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా బీజేపీ ఆదివాసీ నాయకులు కుంజా ధర్మా బాలికలను ప్రోత్సహిస్తూ రూ.1,000 ఆర్థిక సహాయం అందజేశారు.భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని పలుమార్లు తన సేవా కార్యక్రమాల ద్వారా నిరూపించుకున్న శివ నాగస్వామి, మరోసారి ఆదివాసీ బాలికల క్రీడా ప్రతిభను గుర్తించి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని యువ నాయకులు కుంజా సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి హాకీ పోటీల్లో తమ ప్రతిభను చాటి, భద్రాచలం ప్రాంతానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పొడియం రామమ్మ, పొడియం ముత్తయ్యలతో పాటు పిఇడి పూనెం రవీందర్, నంద్యాల బాలకృష్ణ, సాయి కౌశిక్, సవలం వంశీ, కట్టం రాముడు, కోడి బాలయ్య, ఇరకం ఎర్రయ్య, తుర్రం ముద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు పాల్గొన్న

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



భద్రాద్రి జిల్లా నవంబర్ 26 (తొలి వార్త) పాల్వంచ పట్టణ కేంద్రంలోని ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించిన జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులు,రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని అంశాలను పరిరక్షించే బాధ్యత ప్రతి భారతదేశ పౌరుడిపై ఉందని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది అని ప్రతి భారత పౌరుడి హక్కులకు రక్షణ కవచం అన్నారు. దేశంలో ని ప్రతి ఒక్కరూ రాజ్యాంగం విలువలను గౌరవిస్తూ సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం న్యాయం అనే ఆశయాలతో ముందుకు సాగాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ కమిటీ నాయకులు కాల్వ భాస్కర్ రావు, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి సోమయ్య, కాంగ్రెస్ నాయకులు సాధం రామకృష్ణారావు, యర్రం శెట్టి ముత్తయ్య, డిష్ నాగేశ్వరరావు, పైడిపల్లి మహేష్, బండి లక్ష్మణ్, కొమర్రాజు విజయ్, వల్లమల్ల సుందర్ రావు, పెంకె శ్రీను, కటుకూరి శేఖర్, వాలపల్లి రాంబాబు, కాపర్తి వెంకటాచారి, జమాల్ సైదులు, మాలంపాటి కిరణ్, జయరాజు, గుర్రం వెంకటరత్నం, వీర కుమార్, షేక్ షఫీ, అబ్దుల్లా,కృష్ణారెడ్డి, షేక్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం

సంవిధాన్ రక్షక్ ర్యాలీలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భువనగిరి, నవంబర్ 26 (తొలి వార్త): భారత రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం సాగిస్తుందని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన సంవిధాన్ రక్షక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని లిబర్టీ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి బి.ఎం. సందీప్ కుమార్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అడుగులు కలిపారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ మౌలిక విలువలను కాపాడాల్సిన ఆవశ్యకతను నాయకులు పునరుద్ఘాటించారు. అఖిల భారత కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగం నిర్దేశించిన విలువలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే ప్రయత్నాలను ఐక్యంగా ఎదుర్కొంటామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో భువనగిరి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజ్యాంగ పరిరక్షణకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

సోషల్ వర్కర్ లతీఫ్ ఆధ్వర్యంలో

గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్.



వైరా నవంబర్ 26 తొలి వార్త. సిరిపురం కేజీ గ్రామంలో సోషల్ వర్కర్ లతీఫ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ నిర్వహిస్తున్నారు. సిరిపురం కేజీ గ్రామానికి చెందిన తడిక వల్ల శిరీష గర్భిణి స్త్రీని మరియు ఇలపనూరి నాగమణి అనే గర్భిణీ స్త్రీని టెస్టుల నిమిత్తం వైరా సోమవారం గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లి టెస్టు అనంతరం మరల గర్భిణీ స్త్రీలు వారి ఇంటి వద్ద జరిగింది. వైరా మండలంలోని కొన్ని పరిసర గ్రామాల గర్భిణీ స్త్రీలు చల్లార మండలంలోని కొన్ని పరిసర గ్రామాల గర్భిణీ స్త్రీలు కు 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ లతీఫ్ మాట్లాడుతూ సమాజంలో సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే సంకల్పంతో పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉండాలి అనే సంకల్పంతో ఈ ఉచిత ఆటో సర్వీస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సోషల్ వర్కర్ లతీఫ్ ఫోన్ నెంబర్ 9603747878 కి ఫోన్ చేయగలరని తెలిపారు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

అమెరికా భారత్ వ్యవసాయ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి.

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఖమ్మంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో మోటర్ సైకిల్ ప్రదర్శన.





ఖమ్మం నవంబర్ 26 తొలి వార్త. ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా నరేంద్ర మోడీ నాయకత్వంలోనే కేంద్ర ప్రభుత్వం దేశ రైతం గానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ రైతు ఉద్యమం ప్రారంభమైన నవంబర్ 26న సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు గురువారం ఖమ్మంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి జెడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు మోటార్ సైకిల్ ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగా పరిరక్షణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 14 సంవత్సరాల నుంచి కార్పోరేట్ కంపెనీలకు రాయితీలు మహోత్సవాలు అందిస్తూ రైతులు పైన భారం మోపి వ్యవసాయ రంగంలో దెబ్బతీశారని అన్నారు. దేశంలో రైతులు ఆత్మహత్యలు పెరుగుతూ ఉంటే నివారించవలసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా తో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను అమలు చేయుటకు ఉత్సాహంగా ఉందని అన్నారు. ఎరువులు సబ్సిడీ తగ్గిస్తూ అంతర్జాతీయ మార్కెట్ ధరలను నేరుగా రైతులు మీద వేస్తుందని అన్నారు. కోట్లాదిమందికి ఉపాధి కల్పించే వ్యవసాయ రంగానికి రాయితీలు ఇవ్వకుండా కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు రద్దు చేయడం పనులు తగ్గింపు లాంటి విధాన నిర్ణయాలు ద్వారా మద్దతు పలుకుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్య అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కరువు ఏర్పడిన తుఫాన్ పరిహారాలు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించలేదు అని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టమును పథకంగా మార్చి పేదలకు అన్యాయం చేసే కుట్ర చేసిందని అన్నారు. ఉపాధి హామీ చట్టం అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రైతు సంఘాల జిల్లా అధ్యక్షులు మద్దినేని రమేష్ దొండపాటి రమేష్ మలీదు నాగేశ్వరరావు వై ప్రకాష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్ను వెంకటేశ్వర్లు వివిధ సంఘాల నాయకులు కొల్లేటి నాగేశ్వరరావు షేక్ మీరా వాసిరెడ్డి ప్రసాద్, ప్రతాప్లేని వెంకటేశ్వరరావు దొండపాటి నాగేశ్వరరావు గోడపర్తి నాగేశ్వరరావు షేక్ ఖాసిం బోడపాట్ల సుదర్శన్ ప్రవీణ్ రాజు పోర్టు కళావతి నిర్మల పాపారావు సుదర్శన్ మోహన్ రావు పాశం అప్పారావు శివలింగం జె రామారావు తదితరులు పాల్గొన్నారు.

దాన ధర్మ ట్రస్ట్ సేవా చైర్మన్ రాధ ఆధ్వర్యంలో

వేములూరు గ్రామాలలో 40 కుటుంబాలకు వస్త్రాలు నిత్యావసర సరుకులు పంపిణీ



భద్రాద్రి జిల్లా నవంబర్ 26(తొలి వార్త) అశ్వాపురం మండల పరిధిలోని మనుబోతుల గూడెం గ్రామపంచాయతీ వేములూరు గ్రామలలో దాన ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ గంట రాధ నేతృత్వంలో గ్రామంలోని వలస ఆదివాసిల 40 కుటుంబాలకు వివిధ వస్తువులతో సరుకులు కిట్లను, ట్రస్ట్ నిర్వాహకురాలు రాధ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి అందించిన కిట్‌లో రగ్గులు, చద్దర్లు, షర్టులు, చీరలు, చిన్నపిల్లల బొమ్మలు తదితర వస్తువులను అందజేశారు. ఒక్కో కిట్ విలువ సుమారు రూ.3 వేలుగా, ఒక లక్ష ఇరవై వేల రూపాయల వస్తువులను అందజేసినట్టు నిర్వాహకులు,తెలిపారు.సామాజిక బాధ్యతలో భాగంగా అవసరమైన కుటుంబాలకు ఉపయోగపడే వస్తువులను,అందించడం,అభినందనీయమని మను బోతుగూడెం గ్రామాల ప్రజలు గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించటం చాలా అభినందనీయమని ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రాధాకు కృతజ్ఞతలు తెలిపి మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని స్థానిక గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

రాజ్యాంగ హక్కులు, పౌర బాధ్యతలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

ఉచిత న్యాయ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ

సద్వినియోగం చేసుకోవాలి సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత



రామన్నపేట, నవంబర్ 26 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని, ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, గౌరవప్రదమైన జీవనానికి రాజ్యాంగం భరోసా కల్పిస్తుందని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ జి. సబిత అన్నారు. జాతీయ న్యాయ దినోత్సవం, భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జి. సబిత అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, రాజ్యాంగ విలువలపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కుల, మత, ప్రాంత, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందించడమే రాజ్యాంగం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు, మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి న్యాయ సేవలను చేరువ చేయడంలో న్యాయ సేవా సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరూ న్యాయానికి దూరం కాకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సహాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన పెంపొందించడం ద్వారా సమాజంలో న్యాయం, సమానత్వం, సామాజిక సామరస్యాన్ని బలోపేతం చేయవచ్చని వివరించారు. ఈ సందర్భంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్నకుమారి, రెండో తరగతి న్యాయాధికారి డి. సత్యయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయపరమైన అవగాహన కల్పించడం ద్వారా చట్టబద్ధమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి దోహదపడవచ్చని పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాది ఎస్. ప్రవణ్ కుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.ఎ. మజీద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీక అని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవడంతో పాటు ప్రతి పౌరుడు తన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని అన్నారు. ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడంలో న్యాయవాదులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రతినిధులు, ప్యానల్ న్యాయవాదులు జె. ప్రభాకర్, ఎం. వెంకట్ రెడ్డి, వై. యాదయ్య, న్యాయ సహాయ మండలి న్యాయవాది ఎన్. స్వామి, న్యాయవాదులు బి. దేవిడ్, అజీమ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు. రామన్నపేటలోని మూడు న్యాయస్థానాలకు చెందిన సూపరింటెండెంట్లు, కోర్టు సిబ్బంది హాజరయ్యారు. రాజ్యాంగం పట్ల గౌరవం, చట్టాల పట్ల అవగాహన, పౌర బాధ్యతల పట్ల నిబద్ధత ప్రతి ఒక్కరిలో పెంపొందించడంతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం అందుబాటులో ఉండాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఎఫ్ జిల్లా నాయకులు తేల్లూరి యాదగిరి.ఎ

కొనిజర్ల మండల ఎం ఇ ఎఫ్ కార్యదర్శి ఇరుమళ్ళ లాలయ్య.

ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కొర్ల కంటి రవికుమార్.

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోడ్డుగొర్ల నాగయ్య.



కొనిజర్ల నవంబర్ 26 తొలి వార్త. కొనిజర్ల మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎఫ్ ఈ ఎఫ్ జిల్లా నాయకులు తెల్లూరి యాదగిరి, ఎంఈఎఫ్ జిల్లా కార్యదర్శి ఇరుమల లాలయ్య, ఎంఎస్పి కొనిజర్ల మండల అధ్యక్షులు కొర్ల కంటి రవికుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గొడ్డు గొర్ల నాగయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని అంశాలను పరిరక్షించే బాధ్యత ప్రతి భారతదేశ పౌరుడు పై ఉంటుందని వారు తెలిపారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది అని ప్రతి భారత పౌరుడు హక్కులకు రక్షణ కవచం అని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ రాజ్యాంగం విలువలను గౌరవిస్తూ సమానత్వం స్వేచ్ఛ న్యాయం అనే ఆశయాలతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర నరేష్, కిన్నెరవెంకటేశ్వర్లు, భద్రాచలం రామారావు వెంకన్న ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై మహిళలు మరింత అవగాహన పెంచుకోవాలి

జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్





భువనగిరి, నవంబర్ 26 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై మహిళలు మరింత అవగాహన పెంచుకోవాలని జవహర్ బాల్ మంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించే బలమైన పునాది అని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగానే దేశానికి సమగ్రమైన రాజ్యాంగం లభించిందని పేర్కొన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో పాశం జనార్దన్ అధ్యక్షతన నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పనలో మహిళా సభ్యుల పాత్ర ఎంతో కీలకమైందని, రాజ్యాంగ రచనలో పాల్గొన్న మహిళా నాయకురాళ్ల సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. అంబేద్కర్‌తో పాటు రాజ్యాంగ సభలోని పలువురు మహిళలు కూడా రాజ్యాంగ రూపకల్పనలో ముఖ్యమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. రాజ్యాంగం మహిళలకు ఓటు హక్కు, స్తి హక్కుతో పాటు పురుషులతో సమానంగా జీవించే హక్కులు, అవకాశాలు కల్పించిందని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలకు విఘాతం కలిగించే ఆలోచనలు చోటుచేసు కుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, చట్టాలు, తమకు కల్పించిన రక్షణలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వరకట్న నిషేధ చట్టం అమలులో ఉన్నప్పటికీ సమాజంలో వరకట్న వేధింపులు పూర్తిగా తగ్గడం లేదని, చట్టాలను కఠినంగా అమలు చేయడంతో పాటు మహిళలకు వారసత్వంగా లభించిన ఆస్తి హక్కులను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. మహిళలు తమ హక్కుల కోసం ప్రశ్నించడంతో పాటు రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న వారందరితో భారత రాజ్యాంగ పీఠికను చదివించి, రాజ్యాంగ విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పాశం అలివేలు, ఎన్ఎస్‌డీసీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రవణ్, సంస్థ డైరెక్టర్ చేగూరి జయమ్మ, శిక్షణ కేంద్రం శిక్షకురాలు పబ్బాల విజయ, శిక్షణ కేంద్రానికి చెందిన యువతులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఎఫ్ జిల్లా నాయకులు తేల్లూరి యాదగిరి.ఎ

కొనిజర్ల మండల ఎం ఇ ఎఫ్ కార్యదర్శి ఇరుమళ్ళ లాలయ్య.

ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కొర్ల కంటి రవికుమార్.

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోడ్డుగొర్ల నాగయ్య.

కొనిజర్ల నవంబర్ 26 తొలి వార్త. కొనిజర్ల మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎఫ్ ఈ ఎఫ్ జిల్లా నాయకులు తెల్లూరి యాదగిరి, ఎంఈఎఫ్ జిల్లా కార్యదర్శి ఇరుమల లాలయ్య, ఎంఎస్పి కొనిజర్ల మండల అధ్యక్షులు కొర్ల కంటి రవికుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గొడ్డు గొర్ల నాగయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని అంశాలను పరిరక్షించే బాధ్యత ప్రతి భారతదేశ పౌరుడు పై ఉంటుందని వారు తెలిపారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది అని ప్రతి భారత పౌరుడు హక్కులకు రక్షణ కవచం అని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ రాజ్యాంగం విలువలను గౌరవిస్తూ సమానత్వం స్వేచ్ఛ న్యాయం అనే ఆశయాలతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర నరేష్, కిన్నెరవెంకటేశ్వర్లు, భద్రాచలం రామారావు వెంకన్న ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి..



నూతనకల్, నవంబర్ 26 (తొలి వార్త) మండల పరిధిలోని యడవల్లి గ్రామ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం,గ్రామ అభివృద్ధి పనుల రూపకల్పనకు కృషిచేయాలని కోరుతూ జిల్లా గ్రామీణ పరిపాలన అధికారికి సర్పంచ్ జటంగి సరిత కృష్ణ గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు అధికారితో మాట్లాడుతూ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను గురించి తెలియపరచి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు వారు తెలిపారు.గ్రామంలో మౌలిక వసతుల రూప కల్పనకు తమ వంతు కృషి చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకం

ప్రతి కుటుంబానికి ఒక భరోసా ఎంపీడీవో సునీత..



నూతనకల్, నవంబర్ 26 తొలి వార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఒక భరోసా అని మండల అభివృద్ధి అధికారి సునీత అన్నారు.గురువారం మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తికి జీవిత బీమా పథకం వర్తిస్తుందని, మిగతా కుటుంబ సభ్యులందరికీ నామినిగా చేసుకుననే అవకాశం కల్పించబడిందని,దీనికై 18 నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు.అనుకొని పరిస్థితులలో కుటుంబ పెద్దను కోల్పోయినట్లయితే ప్రభుత్వం తరఫున ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఉపకరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జటంగి సరిత కృష్ణ, ఉపసర్పంచ్ దిండిగాల భూలక్ష్మి వెంకన్న,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి చలమయ్య,ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భరోసా కుటుంబ జీవిత బీమా..



నూతనకల్,నవంబర్ 26 తొలి వార్త ప్రతి కుటుంబానికి భరోసా కుటుంబ జీవిత బీమా అని ఎంపీఓ హరి సింగ్,సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్ అన్నారు.గురువారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రతి ఒక్కరూ జీవిత బీమాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఉదయ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి గడ్డమీది శ్రీనాథ్,ఉప సర్పంచ్ మంగళపల్లి నారాయణ,వార్డు సభ్యులు,ఆయా శాఖల అధికారులు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంవిధాన్ రక్షా మార్చ్ విజయవంతానికి ప్రతి డివిజన్ నుంచి 100 మంది తరలిరావాలి

తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 26,తొలి వార్త ప్రతి నిధి. రాబోయే ఎన్నికల్లో ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి.పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి. డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం.ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ఈరోజు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా డివిజన్ అధ్యక్షులు, డీసీసీ కార్యవర్గ సభ్యులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంవిధాన్ రక్షా కార్యక్రమంలో భాగంగా నవంబర్ 26న హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. లిబర్టీ సర్కిల్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు ఈ ర్యాలీ కొనసాగనుంది. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటమే లక్ష్యంగా చేపట్టిన సంవిధాన్ రక్షా మార్చ్‌ను విజయవంతం చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డీసీసీ జిల్లా మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కున్న శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇంచార్జి కొలను హనుమంత్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లక్ష్మీకాంత్ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్ జిల్లా డివిజన్ అధ్యక్షులు, డీసీసీ కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమాజ సేవకులకు సన్మానం

ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ లుగా రాష్ట్ర ప్రభుత్వ అవార్డు అందుకున్న నాగేశ్వరావు, శ్రవణ్,

బి. ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న చిప్పలపల్లి బాబు.

దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 26,తొలి వార్త ప్రతి నిధి సామజిక అసమానతలపై పోరాడుతూ, సమాజ హితం కోసం పని చేసే వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒకరిపై ఉందని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,తెలంగాణ మాదిగ పోరాట సమితి వ్యవస్థపక అధ్యక్షులు మర్మముల మల్లేష్ అన్నారు.దళిత బహుజన ఉద్యమాల్లో సుదీర్ఘ కాలంగా క్రియాశీలకంగా పనిచేస్తున్న నాయకులు చిప్పలపల్లి బాబుకు ఇటీవల డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు, అదేవిదంగా ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ మాచర్ల.నాగేశ్వర్ రావు, ఈనాడు ఫోటో జర్నలిస్ట్ శ్రవణ్ కు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ అవార్డులు అందుకున్న సందర్భంగా గురువారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.లాస్ట్ బస్ స్టాప్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, బాబు, శ్రవణ్ లకు దళిత బహుజన నాయకులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా ప్రతీ ఒక్కరూ త్యాగనిరతితో పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో యువజన నాయకులు సాయి కుమార్ పంతుల, సీనియర్ జర్నలిస్ట్ లు డప్పు రామస్వామి,జోగు వెంకట్, ఎర్ర యాకన్న, బాస్వాడ వెంకటేష్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా,గణేష్, పండి నరేష్, సుధాకర్,జెల్ల శివ, నీరుడు శివ,బాలు, నాయకులు తెలంగాణ సోమన్న,ప్రవీణ్, గందం సుమన్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం

వద్ద 79 వ రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్.





ఖమ్మం నవంబర్ 26 తొలి వార్త. ఖమ్మం నగరంలోని జడ్పీ సెంటర్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 79 వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని అంశాలను పరిరక్షించే బాధ్యత ప్రతి భారత దేశ పౌరుడు పై ఉంటుందని అన్నారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది అని ప్రతి భారత పౌరుడు హక్కులకు రక్షణ కవచం అని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ సమానత్వం స్వేచ్ఛ న్యాయం అనే ఆశయాలతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు మడుపల్లి బాబు జిల్లా కార్యదర్శి గొల్లమందల నరసయ్య, ఖమ్మం ఎస్ టి ఓ మోదుగు యాలాద్రి ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మేళ్లచెరువు బాబు, ప్రధాన కార్యదర్శి పిట్టపింజర రాము వర్కింగ్ ప్రెసిడెంట్ చెరుకుపల్లి మురళి కార్యదర్శి దారిల్లి వెంకయ్య బచ్చలకూరి శ్రీకాంత్ నారపోగు కిరణ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్

చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికిన

వ్యవసాయ శాఖ

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

డిసెంబరు 30న ఫైనల్ లిస్ట్

పట్టభద్రుల ఓటర్ల జాబితా ప్రకటించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి విడుదల చేశారు



కొత్తగా ఓటు కోసం ఫారం 18 సమర్పించాలని సూచించారు

మహబూబ్‌నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్, వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఈ రెండు నియోజకవర్గాల్లో మొత్తం 11,89,191 మంది ఓటర్లు నమోదయ్యారు.

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ జాబితా

మహబూబ్‌నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ నియోజకవర్గంలో 5,99,419 దరఖాస్తులు వచ్చాయి. అందులో 31,314 అధికారులు తిరస్కరించారు. ఆమోదం పొందిన దరఖాస్తుల్లో 3,36,668 పురుషులు, 2,31,433 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా మేడ్చల్ మల్కాజిగిరిలో 1,36,239, రంగారెడ్డి జిల్లాలో 1,44,161 దరఖాస్తులు ఆమోదం పొందాయి.

వరంగల్ - ఖమ్మం - నల్గొండ నియోజకవర్గంలో

వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం 6,70,407 దరఖాస్తులు వచ్చాయి. 49,321 తిరస్కరణకు గురయ్యాయి. ఆమోదం పొందిన దరఖాస్తుల్లో 3,73,984 పురుషులు, 2,47,095 మహిళలు ఉన్నారు. మొత్తంగా 6,21,086 దరఖాస్తులు ఓకే అయ్యాయి.

ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో జాబితా

ముసాయిదా జాబితాను తెలంగాణ అధికారిక వెబ్‌సైట్ ప్ట్రజూం://ఎవశీవశ్రీఖఅస్త్రుఖు.అఅఎ.అఅ లో చూడవచ్చునని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ముసాయిదా జాబితాపై నవంబర్ 25 నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తారన్నారు. పేరు లేని గ్రాడ్యుయేట్లు కొత్తగా ఓటు కోసం ఫారం -18 సమర్పించాలని సూచించారు. సవరణల కోసం ఫారం 8, తొలగింపు కోసం ఫారం 7 అందించాలని కోరారు.

డిసెంబరు 30న తుది జాబితా

గత గ్రాడ్యుయేట్ ఎన్నికలకు మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో దరఖాస్తులు 5,76,462 రాగా, వరంగల్-ఖమ్మం-నల్గొండలో 5,63,282 వచ్చాయి.గ్రాడ్యుయేట్ ఓటర్ల ముసాయిదా జాబితాలో అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత, డిసెంబరు 30న తుది జాబితా ప్రకటిస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తుది జాబితా ప్రచురించిన తర్వాత కూడా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ చివరి రోజు వరకూ కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

ఫారం-18లో నమోదు ఇలా

అర్హులైన గ్రాడ్యుయేట్లు ఆన్‌లైన్‌లో ఫారం-18 ద్వారా ఓటర్ల జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవచ్చు. ఓటు నమోదు చేసుకోవడానికి ఎవశీవశ్రీఖఅస్త్రుఖు.అఅఎ.అఅ అధికారిక ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయాలి. ఆ తర్వాత ఎన్‌రోల్‌మెంట్ ఇన్ ఎలక్టోరల్ రోల్స్ ఫర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ఫర్(2) గ్రాడ్యుయేట్స్ కానిస్టిట్యూయెన్సీ ఎంపిక చేసుకోవాలి. ముందుగా దరఖాస్తుదారులు తాము ఓటు వేయాలనుకుంటున్న గ్రాడ్యుయేట్ నియోజకవర్గాన్ని, ఆ తర్వాత తమ జిల్లాను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.

వ్యక్తిగత వివరాలు

దరఖాస్తుదారుని పేరు, ఇంటి పేరు, తండ్రి, తల్లి, భర్త పేరు, పుట్టిన తేదీ, విద్యార్హతలు, వృత్తి లాంటి ప్రాథమిక వివరాలను నమోదు చేయాలి. ఒకవేళ దివ్యాంగులైతే దృష్టి, వినికిడి, లేదా శారీరక లోపం ఉన్నవారు అనే ఆప్షన్‌ను ఎంపిక చేయాలి.

చిరునామా

ఇంటి నంబర్, వీధి, ప్రాంతం, గ్రామం, పట్టణం, పోస్ట్ ఆఫీసు, మండలం, పిన్‌కోడ్ తదితర వివరాలను నమోదు చేయాలి.

ఓటరు ఐడీ, ఆధార్ వివరాలు

ఓటరుకు సంబంధించిన అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా వివరాలతో పాటు ఓటరు గుర్తింపు కార్డు ఐడీ నంబర్‌ను నమోదు చేయాలి.

విద్యార్హత వివరాలు

మీ పట్టభద్రులా లేదా డిప్లొమా పూర్తి చేసిన యూనివర్సిటీ పేరు, పాసైన సంవత్సరం తదితర వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. చివరగా దరఖాస్తుదారుని పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను 100 కేబీ కంటే తక్కువగా ఉండేలా అప్‌లోడ్ చేయాలి. డిగ్రీ లేదా డిప్లొమా సర్టిఫికెట్‌ను కేవలం ఇమేజ్ ఫార్మాట్‌లోనే 200 కేబీలోపు మాత్రమే ఉండేలా అప్‌లోడ్ చేయాలి. చివరిగా గతంలో వేరే ఏ గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలోనూ ఓటు నమోదు చేసుకోలేదని డిక్లరేషన్ ఇస్తూ మీ మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ నమోదు చేయాల్సి ఉంటుంది. ఆపై అక్కడ కనిపించే క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేసి అప్లికేషన్‌ను సమర్పించాల్సి ఉంటుంది.

శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాలు

సీఎం సమక్షంలో అందించనున్న దాత

శ్రీవారి విరాళానికి సంబంధించిన ఆభరణాలు తిరుమల చేరుకున్నాయి. ప్రత్యేక వాహనం ద్వారా భారీ బందోబస్తుతో ఆలయానికి సురక్షితంగా చేర్చారు.



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామికి ఓ ప్రముఖ పారిశ్రామికవేత్త భారీ కానుకను సమర్పించనున్నారు. సుమారు రూ.160 కోట్ల విలువైన 121 కిలోల బంగారు ఆభరణాలను ఆయన శ్రీవారికి విరాళంగా అందించనున్నారు. ఈ అపురూప ఘట్టంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం తిరుమల రానున్నారు.నేడు తిరుపతి, తిరుమలలో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. గురువారం ఉదయం తిరుపతి ఎస్వీ వ్యవసాయ విశ్వవిద్యాలయం వద్ద ఉన్న హెలిపాడ్‌కు చేరుకొనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమలకు బయలుదేరి గాయత్రీ నిలయానికి చేరుకుంటారు. ఉదయం 11.10 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల మధ్య వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకుంటారు. ఆ తర్వాత సుమారు రూ.160 కోట్ల విలువైన 121 కిలోల బరువున్న 45 రకాల ఆభరణాలను సమర్పించనున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని రంగనాయకుల మండపంలో సీఎం చంద్రబాబు సమక్షంలో దాత ఈ బంగారు ఆభరణాలను టీటీడీ ఉన్నతాధికారులకు అధికారికంగా అందజేస్తారు. ఇందుకోసం అధికారులు బుధవారం రంగనాయకుల మండపంలో ప్రత్యేక చెక్క బల్లలను సిద్ధం చేశారు.విరాళంగా అందించనున్న బంగారు ఆభరణాలను ప్రత్యేక వాహనంలో, భారీ పోలీసు బందోబస్తు నడుమ ఇప్పటికే తిరుమల శ్రీవారి ఆలయానికి సురక్షితంగా చేర్చారు. ప్రస్తుతం స్వామివారి నిత్య అలంకరణకు మూడు సెట్ల ఆభరణాలు అందుబాటులో ఉన్నాయి. శ్రీవారికి అలంకరించే అసలు ఆభరణాల తరహాలోనే దాత నగలను తయారు చేయించారు. కిరీటం నుంచి కాలి అందెల వరకు 45 రకాల ఆభరణాలను ఇవ్వనున్నారు. దాత అందించే కానుకతో కలిపి శ్రీవారి ఆభరణాల సెట్లు నాలుగుకు చేరనున్నాయి.

ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ అవినీతి కట్టడికి రవాణాశాఖ చర్యలు

వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షల నిర్వహణ, సర్టిఫికెట్ల జారీలో అవినీతికి ముకుతాడు వేసేలా రవాణాశాఖ మరో నిర్ణయం తీసుకుంది

ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు జారీచేసే ఆధీకృత పరీక్ష కేంద్రాలు అక్రమాలు చేయకుండా చర్యలు చేపట్టింది.

ఏటీఎస్‌లలో అక్రమాల కట్టడికి ఫాస్టాగ్ రీడర్లు



వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షల నిర్వహణ, సర్టిఫికెట్ల జారీ చేసే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు-ఏటీఎస్‌లు అవినీతికి పాల్పడకుండా, ముకుతాడు వేసేలా రవాణా శాఖ మరో నిర్ణయం తీసుకుంది. ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు జారీ చేసే ఆధీకృత పరీక్ష కేంద్రాలు అక్రమాలు చేయకుండా చర్యలు చేపట్టింది. ప్రతి ఏటీఎస్ కేంద్రంలో ఫాస్టాగ్ ఆర్ఎఫ్ఐడీ రీడర్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. డిసెంబరు 7 కల్లా ప్రతి ఏటీఎస్‌లోనూ తప్పకుండా వీటిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది.వాహనాలు లేకుండా ఎఫ్‌సీ జారీ చేయకుండా కొందరు లారీలు, బస్సుల యజమానులతో పలు ఏటీఎస్ నిర్వాహకులు కుమ్మక్కై వాహనాలు ఏటీఎస్‌కు రాకపోయినా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఇందుకు పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పల్నాడు జిల్లా ఏటీఎస్ నిర్వాహకుడు ఇలాగే విశాఖపట్నానికి చెందిన ఓ స్కూల్ బస్సు రాకపోయినా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి.దీనిపై విజయవాడ ఉప రవాణా కమిషనర్‌తో విచారణ జరిపించారు. ఆయన పల్నాడు ఏటీఎస్‌కు వెళ్లి రికార్డులు పరిశీలిస్తే, ఆ బస్సు రాకుండానే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేసినట్లు తేలింది. దీంతో ఇలాంటివి ఎక్కడా పునరావృతం కాకుండా కమిషనర్ గట్టి చర్యలు చేపట్టారు. ప్రతి ఏటీఎస్‌లోనూ ఆర్ఎఫ్ఐడీ రీడర్లను ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.ఫాస్టాగ్ రీడర్లను ఏర్పాటు చేయడం వల్ల వాహనం రాకపోకల వివరాలు నమోదు అవుతాయి. ఒకవేళ వాహనం రాకుండానే ఎఫ్‌సీ జారీ చేసినట్లు ఫిర్యాదులు వస్తే, రీడర్‌లో వివరాలను గుర్తించవచ్చు. ఆర్ఎఫ్ఐడీ రీడర్‌లోని డేటాను కనీసం 3 నెలల పాటు ఉంచాలని, అలా చేయకపోయినా, రికార్డులు తారుమారు చేసే ప్రయత్నం చేసినా, కఠినంగా వ్యవహరిస్తామని రవాణా శాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా హెచ్చరించారు. ఉల్లంఘనలు ఎక్కువగా ఉన్నట్లు తేలితే ఏటీఎస్‌కు ఇచ్చిన అనుమతిని రద్దు చేయడానికి కూడా వెనకాడబోమని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ఫాస్టాగ్ రీడర్లను ఏర్పాటు చేసేలా చూడాలంటూ, కేంద్ర రవాణా, హైవేల మంత్రిత్వ శాఖకు కూడా కమిషనర్ లేఖ రాశారు.

ఏటీఎస్‌లో ఫిట్‌నెస్ పరీక్ష ఇలా:

వాహనాల బ్రేక్‌లను, ఇంజిన్ సామర్థ్యాన్ని, కాలుష్య ఉద్గారాలను, ఇతర అంశాలను సెన్సర్లతో ఆటోమేటిక్‌గా పరీక్షిస్తారు.

ఫలితాలు నేరుగా కేంద్ర రవాణా శాఖ పరిధిలో ఉండే 'వాహన్' పోర్టల్‌లోకి అప్‌లోడ్ అవుతాయి.

మానవ జోక్యం లేకుండా పారదర్శకత పెరిగి అవినీతి నియంత్రణకు దోహదపడుతుంది.

ఫిట్‌నెస్ ఉన్న వాహనాలకే సర్టిఫికెట్లు వస్తాయి. ఫలితంగా ప్రమాదాలు తగ్గి రోడ్డు భద్రత మెరుగు పడే అవకాశం ఉంటుంది.

గోదావరి పుష్కరాలకు రూ.1,100 కోట్లతో ఏర్పాట్లు

అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామన్న మంత్రి పొంగులేటి

భద్రాచలం రామాలయం అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.300 కోట్లు

భద్రాచలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

ముక్కోటి, తెప్పోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం



గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం ప్రభుత్వం రూ.1,100 కోట్లు కేటాయించిందని, అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. బుధవారం భద్రాచలంలో పర్యటించిన ఆయన, అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సమీక్షించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీ తీరం వెంబడి చేపట్టిన పనులతో పాటు, ఆలయాల పునరుద్ధరణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు.ఈ పర్యటనలో భాగంగా రంగనాయకుల గుట్ట సమీపంలో రూ.5.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మంచినీటి రిజర్వాయర్, పైప్‌లైన్లు, పంపింగ్ వ్యవస్థ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే, స్నానఘట్టాల వద్ద మరుగుదొడ్ల నిర్మాణం, కొత్త మార్కెట్ ప్రాంతంలో రూ. కోటితో చేపట్టనున్న గరిజన బహుళార్థసాధక (మల్టీపర్పస్) మార్కెట్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి, ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ.300 కోట్లు కేటాయించినట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. డిసెంబర్ 19న జరిగే తెప్పోత్సవం, 20న నిర్వహించే ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి అడవుల్లో వేటగాళ్ల ఉచ్చుల కలకలం

69 మృత్యుపాశాలను తొలగించిన అటవీ అధికారులు

మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జంతువులను పట్టుకునేందుకు వేటగాళ్లు వేసిన ఉచ్చులను అధికారులు తొలగించారు

ప్రత్యేక పెట్రోలింగ్‌లో 69 వేట ఉచ్చులను గుర్తించి తొలగించారు

అక్రమ వేటను అరికట్టేందుకు చర్యలు



అడవులు అంతరించిపోతుండటం అక్రమ వేట పెరిగిపోవడంతో రోజురోజుకూ వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రకృతిని కాపాడే మూగజీవాలు మానవుల స్వార్థానికి బలై అంతరించిపోయే ప్రమాదం ఏర్పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అటవీ శాఖ అధికారులు చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్ ఎన్నో వన్యప్రాణుల ప్రాణాలను కాపాడింది. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో అటవీ శాఖ అధికారులు చేపట్టిన ప్రత్యేక పెట్రోలింగ్‌లో వన్యప్రాణులను బంధించేందుకు ఏర్పాటు చేసిన 69 వేట ఉచ్చులను తొలగించారు. ఈ సాహసోపేత చర్య ద్వారా మూగజీవాలకు పొంచి ఉన్న పెను ముప్పును తప్పించిన సిబ్బందిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు.మారేడుమిల్లి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో వన్యప్రాణుల అక్రమ వేటను అరికట్టేందుకు అటవీ సిబ్బంది ప్రత్యేక గస్తీ నిర్వహించారు. రిజర్వ్ ఫారెస్ట్‌లోని కంపార్ట్‌మెంట్ నంబర్ 26/4 ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టగా వేటగాళ్లు అమర్చిన 69 ప్రమాదకరమైన ఉచ్చులు బయటపడ్డాయి. వన్యప్రాణులను అక్రమంగా వేటాడేందుకు వీలుగా మూడు చక్రాల వాహనాల బ్రేక్ వైర్లతో వీటిని అత్యంత పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆ 69 ఉచ్చులను తొలగించి అటవీ జంతువులకు పొంచి ఉన్న పెను ముప్పును తప్పించారు.వన్యప్రాణుల సంరక్షణలో కీలక పాత్ర పోషించిన అటవీ శాఖ సిబ్బందిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, యానిమల్ ట్రాకర్లు, బేస్ క్యాంప్ సిబ్బందిని ఆయన ప్రశంసించారు. నిరంతర గస్తీ, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తత, సమష్టి కృషి వల్లే అనేక మూగజీవాల ప్రాణాలకు ముప్పు తప్పిందని ఆయన పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి అక్రమ వేట ఘటనలు మళ్లీ జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఉప ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. వేటగాళ్లు ఉచ్చుల తయారీకి వాహనాల బ్రేక్ వైర్లను ఉపయోగిస్తున్న నేపథ్యంలో, వాటి విక్రయాలను నియంత్రించాలని సూచించారు. ఇందులో భాగంగా ఆటోమొబైల్ షాపుల యజమానులు, మోటార్ మెకానిక్‌లకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అడవుల్లో అమర్చే ప్రతి ఉచ్చు ఒక మూగజీవి ప్రాణానికి మృత్యుపాశంగా మారుతుందని వాటిని గుర్తించి తొలగించడం ద్వారా జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో సేవ చేసినట్లవుతుందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఉండవల్లిలో కుటుంబ సమేతంగా ఓటేసిన సీఎం చంద్రబాబు

మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగం

ఓటు వేస్తేనే నాయకులను ప్రశ్నించే నైతిక హక్కు ఉంటుందన్న ముఖ్యమంత్రి

డబ్బు తీసుకోకుండా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి

రాష్ట్రంలో రెండో విడత పురపాలక, తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన కుటుంబ సభ్యులు మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అమరావతి సమీపంలోని ఉండవల్లిలో ఉన్న ఎంపీయూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి తమ ఓటు వేశారు.ఓటు వేసిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. బాధ్యత గల ప్రతి పౌరుడూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక

గర్భం దాచిపెట్టిన విద్యార్థిని.. హాస్టల్ బాత్రూంలో ప్రసవం

మహబూబాబాద్ గిరిజన హాస్టల్‌లో ఘటన

బాత్రూంలో జన్మించిన శిశువు మృతి

అస్వస్థతకు గురైన విద్యార్థినికి ఆసుపత్రిలో చికిత్స

గర్భవతి అనే విషయాన్ని దాచిపెట్టిన విద్యార్థిని

ఘటనపై కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. గిరిజన బాలికల డిగ్రీ కళాశాల వసతిగృహంలో ఓ విద్యార్థిని బాత్రూంలో ప్రసవించగా, అప్పుడే పుట్టిన మగ శిశువు మృతి చెందాడు. ప్రస్తుతం విద్యార్థిని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.వివరాల్లోకి వెళితే.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలానికి చెందిన ఓ యువతి, మహబూబాబాద్‌లోని గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ప్రథమ సంవత్సరంలో చేరింది. అయితే, జులై 15న కళాశాలలో చేరేనాటికే ఆమె గర్భవతిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు గానీ, కళాశాల సిబ్బందికి గానీ తెలియకుండా గోప్యంగా ఉంచింది.ఈ క్రమంలో కడుపునొప్పిగా ఉందని చెప్పి బాత్రూంకు వెళ్లిన విద్యార్థిని, అక్కడే ఓ మగబిడ్డకు జన్మనిచ్చింది. విషయం తెలుసుకున్న హాస్టల్ సిబ్బంది వెంటనే ఆమెను, శిశువును మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే శిశువు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆసుపత్రిలో కోలుకుంటోంది. ఈ ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ పోలీసులు తెలిపారు.

"వెంకటేశ్వర స్వామి" దివ్యాశీస్యుసులు భక్తుందరిపై సంపూర్ణంగా ఉండాలి

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నవంబర్ 26,తొలి వార్త ప్రతి నిధి.

ఈరోజు 132 - జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్ నగర్ ఫేజ్ -2 లోని శ్రీ వెంకటేశ్వర అన్న ప్రసాద క్షేత్ర ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ధ్వజారోహణ కార్యక్రమంతో పాటు స్వామి వారి పునః ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వెంకటేశ్వర స్వామి వారి దయ భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. కాలనీ వాసులంతా ఐకమత్యంతో ఉంటూ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కోశాధికారి మల్లీశ్వర్ రావు, వసంత్ కుమార్, కాలనీ వాసులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మలబద్ధకంతో ఇబ్బందిపడుతున్నారా ఈ "యోగాసనాలు" హెల్ప్ అవుతాయట!

వయసుతో సంబంధం లేకుండా మెజార్టీ పీపుల్ ఎదుర్కొనే ఆరోగ్య సమస్య "మలబద్ధకం"

దీనిని తగ్గించుకునేందుకు యోగ బెటర్ ఆప్షన్ అంటున్న నిపుణులు!



చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మెజార్టీ పీపుల్ ఇబ్బందిపడే సమస్య మలబద్ధకం. దీని కారణంగా రోజంతా ప్రశాంతంగా ఉండలేరు. మలవిసర్జన కాక.. కడుపులో బరువుగా ఉన్నట్టు ఫీలవుతుంటారు. అయితే మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. అందుకే మలబద్ధకాన్ని తగ్గించుకునేందుకు మందులు వాడుతుంటారు. అయితే దీర్ఘకాలం వీటిని వాడితే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉందంటున్నారు వైద్య నిపుణులు. మందుల తీసుకోవడం బదులు కొన్ని యోగాసనాలతో మలబద్ధకాన్ని తగ్గించుకోవచ్చని వివరిస్తున్నారు. ఇంతకీ అవి ఏంటి ఎలా వేయాలి అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.యోగకు మలబద్ధకానికి సంబంధం ఏంటి: మన మెదడుకు, జీర్ణవ్యవస్థకు మధ్య 'గట్-బ్రెయిన్ యాక్సిస్' అనే బలమైన అనుసంధానం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మానసిక ఒత్తిడి పెరిగినప్పుడు జీర్ణక్రియ నెమ్మదిస్తుందని.. ఈ క్రమంలో యోగ అనేది ఒత్తిడి హార్మోన్లను తగ్గించి, జీర్ణక్రియను నియంత్రించే 'వేగస్ నరాన్ని' ఉత్తేజపరుస్తుందని వివరిస్తున్నారు. అలాగే, కొన్ని రకాల ఆసనాలు పొట్ట భాగంలోని పేగులకు సహజమైన మసాజ్‌లా పనిచేసి వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లేలా ప్రేరేపిస్తాయని చెబుతున్నారు. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనంలో రోజూ యోగ చేయడం వల్ల వృద్ధులలో మలబద్ధకం సమస్య తగ్గడంతో పాటు నిద్రలేమి కూడా తగ్గినట్లు వెల్లడైంది.

మలబద్ధకాన్ని దూరం చేసే యోగాసనాలు

పవనముక్తాసనం: ఈ ఆసనం కడుపుబ్బరం, గ్యాస్ట్రిక్, మలబద్ధకం సమస్యలను తగ్గించడంలో సమర్థవంతంగా పని చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే జీర్ణవ్యవస్థ కండరాలు ఉత్తేజితమై ఆహారం ముందుకు వెళ్లడానికి సహాయపడుతుందంటున్నారు. అలాగే ప్రేగుల పనితీరును మెరుగుపరుస్తుందని వివరిస్తున్నారు. పవనముక్తాసనం వేయడం వల్ల ప్రేగులు మరింత యాక్టివ్‌గా పనిచేస్తాయని.. అపాన వాయువు బయటకు వెళ్లి.. మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు.

ఎలా వేయాలి

యోగ మ్యాట్ మీద వెల్లకిలా(శవాసనం) పడుకోవాలి.ఊపిరి పీల్చుకుంటూ మోకాళ్లను మడిచి, పొత్తికడుపు దగ్గరకు తీసుకురావాలి.చేతులతో కాళ్లను పట్టుకుని తొడలు, పొత్తికడుపుకు ఒత్తిడి కలిగిస్తూ మోకాళ్లను ముఖం వరకు తీసుకురావాలి.తలను పైకెత్తి, గడ్డం మోకాలుకు ఆనించి 30 సెక్లన పాటు ఈ భంగిమలో ఉండి, తిరిగి యథాస్థితిలోకి రావాలి. ఇలా రెండు మూడు సార్లు చేయాలి.భుజంగాసనం: దీనినే కోబ్రా భంగిమ అంటారు. ఈ ఆసనాన్ని తరచూ ప్రాక్టిస్ చేస్తే.. పొట్ట కండరాలకు బలాన్ని ఇస్తుందని, పొట్టను బిగుతుగా చేస్తుందంటున్నారు యోగ గురు శిరీష. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంని.. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో ఉపయోగపడుతుందంటున్నారు. అదే విధంగా ఈ ఆసనం ఛాతీని, ఊపిరితిత్తులను బలోపేతం చేసి, ఆస్తమా, శ్వాస సంబంధ సమస్యల్ని తగ్గిస్తుందంటున్నారు.

ఎలా వేయాలి

మ్యాట్‌పైన బోర్లా పడుకుని కాళ్లను, మడమలను దగ్గరగా తీసుకొచ్చి నిటారుగా ఉంచాలి.చేతులను ఛాతీకి ఇరుపక్కలా ఉంచి విశ్రాంతిగా పడుకోవాలి.ఇప్పుడు గాలి తీసుకుంటూ శరీరాన్ని పైకి లేపాలి. అనంతరం అరచేతులను నేలపై అదిమి పెట్టి తలనూ, ఛాతీ భాగాన్నీ, నాభి స్థానం వరకూ పైకి లేపాలి. ఇదే స్థితిలో ఉంటూ 10-15 సెకన్లు సాధారణ శ్వాసలు తీసుకోవాలి.ఆపై నెమ్మదిగా యథాస్థానానికి వచ్చి శవాసనంలో విశ్రాంతి పొందాలి.వజ్రాసనం: ఇది పొట్ట ప్రాంతంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఆహారం జీర్ణం కావటానికి తోడ్పడుతుందని వివరిస్తున్నారు. మలబద్ధకం, పులితేన్పులు, మొలలు, హెర్నియా నివారణకు తోడ్పడుతుందని చెబుతున్నారు.

వజ్రాసనం ఎలా చేయాలి

రెండు కాళ్లను తిన్నగా చాచి కూర్చోవాలి. ఒకదాని తర్వాత మరో కాలును మోకాళ్ల దగ్గర వంచుతూ వెనక్కి తీసుకురావాలి.పాదాలను పిరుదుల కిందికి తీసుకురావాలి. మడమలు ఎడంగా ఉంచుతూ.. బొటనవేళ్లు తాకేలా చూసుకోవాలి. అరచేతులను మోకాళ్ల మీద ఆనించి ఉంచాలి. తల, వెన్నెముక నిటారుగా ఉంచాలి.కళ్లు మూసుకొని నిదానంగా శ్వాసను తీసుకోవాలి. కొద్దిసేపు అలాగే ఉండి తిరిగి మామూలు స్థితికి చేరుకోవాలి.వజ్రాసనం వేసేటప్పుడు ధ్యాసను శ్వాస మీద కేంద్రీకరించాలి. అయితే, మోకాళ్ల నొప్పులు ఎక్కువగా ఉన్నవారు నొప్పి తగ్గేంతవరకు దీన్ని వేయకపోవటం మంచిది.అర్ధ మత్స్యేంద్ర ఆసనం: మూత్రపిండాలు, కడుపు, క్లోమం, ప్లీహము, లివర్, పెద్దప్రేగును సాగదీయడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని నిపుణులు. శరీరాన్ని డీటాక్స్ చేస్తుందని, పేగు కదలికలను మెరుగుపరుస్తుందంటున్నారు. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు రోజూ అర్ధ మత్స్యేంద్ర ఆసనం ప్రాక్టిస్ చేస్తే మంచిదని సూచిస్తున్నారు.

అర్ధ మత్స్యేంద్ర ఆసనంఎలా చేయాలి

ముందుగా కాళ్లు చాపి కూర్చోవాలి. కుడి కాలును వంచి, ఎడమ పాదం వెలుపలి భాగాన్ని నేలపై ఉంచాలి.ఎడమ కాలును వంచి పిరుదుల కింద ఉంచాలి.ఎడమ చేయి/ మోచేయిని కుడి మోకాలి పైన ఉంచాలి.మెల్లగా కుడి భుజాన్ని పైకి లేపి.. కొంతసేపు ఈ పోజ్‌లో ఉండి ఆ తర్వాత మరో వైపు రిపీట్ చేయాలి. ఇలా ఈ ముద్రను 3-4 సార్లు చేయవచ్చు.సుప్త మత్స్యేంద్రాసనం: మలబద్ధకం సమస్యను దూరం చేయడానికి ఈ ఆసనం ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ భంగిమ వెనుక భాగాన్ని విస్తరించి, వెన్నెముకను సమలేఖనం చేస్తుందని.. సున్నితమైన ట్విస్ట్ ఉదర అవయవాలను మసాజ్ చేస్తుందంటున్నారు. ప్రేగులలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని.. ఆహారం పేగుల నుంచి సులభంగా వెళ్లేలా చేసి.. మలబద్ధకం నుంచి ఉపశమనం అందిస్తుందని చెబుతున్నారు.

సుప్త మత్స్యేంద్రసనం ఎలా చేయాలి

ముందు యోగా మ్యాట్ మీద వెల్లకిలా పడుకుని, అరచేతులను చాచి.. పొజిషన్‌లో పెట్టాలి.మోకాలి వద్ద ఒక కాలు వంచి.. భుజాలను ఫ్లాట్‌గా ఉంచుతూ, మెల్లగా వంగిన కాలును వేరే కాలి పైన ఉంచాలి.ఈ భంగిమలో కొంతసేపు ఉండాలి. ఈ ముద్రను 3 లేదా 4 సార్లు రిపీట్ చేయాలి.

చలి ఉదయం.. పక్షవాతానికి సమయం.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి!

చలికాలంలో 15-20 శాతం పెరుగుతున్న పక్షవాతం కేసులు

ఉష్ణోగ్రతలు తగ్గడంతో రక్తపోటు పెరగడమే ప్రధాన కారణం

ఉదయం 5 నుంచి 10 గంటల మధ్య ముప్పు అత్యధికం

వృద్ధులు, బీపీ, షుగర్ బాధితులు అధిక రిస్క్‌లో ఉన్నట్లు వెల్లడి

ఆకస్మికంగా చలిలోకి వెళ్లవద్దని వైద్య నిపుణుల సూచన



శీతాకాలం చలి తీవ్రత పెరిగేకొద్దీ ఆరోగ్య సమస్యల ముప్పు కూడా పెరుగుతుంది. ముఖ్యంగా పక్షవాతం (స్ట్రోక్) బారినపడే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందని న్యూరాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే చలికాలంలో స్ట్రోక్ కేసులు 15 నుంచి 20 శాతం వరకు పెరుగుతున్నాయని ఆసుపత్రి గణాంకాలు, వైద్య అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా ఉదయం పూట ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

ఎందుకు ప్రమాదకరం

వాతావరణం చల్లబడినప్పుడు, శరీరం తనలోని వేడిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఈ ప్రక్రియలో భాగంగా రక్తనాళాలు సంకోచిస్తాయి (ముడుచుకుపోతాయి). దీనివల్ల రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడి రక్తపోటు (బీపీ) అకస్మాత్తుగా పెరుగుతుంది. పెరిగిన రక్తపోటు పక్షవాతానికి దారితీసే ప్రధాన కారణాల్లో ఒకటి.ముఖ్యంగా ఉదయం 5 గంటల నుంచి 10 గంటల మధ్య ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. రాత్రి విశ్రాంతి తర్వాత శరీరం మేల్కొనే సమయంలో సహజంగానే రక్తపోటు కొద్దిగా పెరుగుతుంది. దీనికి చల్లటి వాతావరణం కూడా తోడవడంతో రక్తపోటు అదుపుతప్పే అవకాశం ఉంటుంది. ఈ రెండు అంశాలు కలిసి పక్షవాతం ముప్పును రెట్టింపు చేస్తాయని వైద్యులు వివరిస్తున్నారు.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి

పక్షవాతం ముప్పు వృద్ధులలో ఎక్కువగా ఉన్నప్పటికీ, కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి. అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్), మధుమేహం (షుగర్), అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులతో బాధపడుతున్న వారు అత్యంత జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. వీరితో పాటు ధూమపానం చేసేవారు, గతంలో పక్షవాతం లేదా గుండెపోటు వచ్చిన వారు కూడా అధిక రిస్క్ గ్రూప్‌లో ఉన్నట్లేనని హెచ్చరిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

నిద్రలేవగానే హఠాత్తుగా చల్లటి వాతావరణంలోకి వెళ్లకుండా, శరీరాన్ని నెమ్మదిగా వెచ్చబరుచుకోవాలి.ఒకే దళసరి దుస్తులకు బదులుగా, పొరలుపొరలుగా దుస్తులు ధరించడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది.బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు వాటిని క్రమం తప్పకుండా, సరైన సమయంలో తీసుకోవాలి.ఆకస్మికంగా శరీరంలో ఒకవైపు బలహీనత, మాట తడబడటం, ముఖం ఒకవైపు వంకర పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకూడదు. వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించాలి. సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ శీతాకాలంలో పక్షవాతం ముప్పునుంచి సురక్షితంగా ఉండవచ్చు.

చలికాలంలో దగ్గు, జలుబుతో బాధపడుతున్నారా ఈ "పథ్యాహారం" తీసుకుంటే సరి

దగ్గు సమస్యకు ఆయుర్వేద ఔషధంతో పరిష్కారం

పిల్లలు, పెద్దలు ఎవరైనా తీసుకోవచ్చు

దగ్గు, జలుబు వంటివి చాలా సాధారణ సమస్యలు. చలికాలం మొదలైందంటే మెజార్టీ పీపుల్ వీటితో బాధపడుతుంటారు. ఇక వింటర్‌లో ఇవి ఒక్కసారి ఎటాక్ అయితే అంత తొందరగా తగ్గవు. పైగా కఫం పేరుకుపోతుంది. ఏ పని చేయాలన్నా ఓపిక ఉండదు. కొన్నికొన్నిసార్లు దగ్గి..దగ్గి.. ఊపిరి పీల్చుకోవడానికి కూడా కష్టం అవుతుంది. ఈ క్రమంలోనే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందేందుకు చాలా మంది మందులు వాడుతుంటారు. అయితే వాటి అవసరం లేకుండా ఓ పథ్యాహారం తీసుకుంటే సరిపోతుందని ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ గాయత్రీ దేవీ చెబుతున్నారు. మరి దగ్గు, జలుబును తగ్గించే ఆ ఔషధం ఏంటో ఇప్పుడు చూద్దాం.దగ్గు, జలుబుకు కారణాలివే: చలికాలంలో దగ్గు, జలుబు ఎక్కువగా రావడానికి వాతావరణ మార్పులే ప్రధాన కారణమని డాక్టర్ గాయత్రీ దేవీ చెబుతున్నారు. కేవలం వాతావరణ మార్పులు మాత్రమే కాకుండా రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం, సైనసైటిస్, అలర్జీలు, కఫ దోషం వంటి వాటి వల్ల కూడా చలికాలం రాగానే దగ్గు, జలుబు వంటి సమస్యలు వ్యాపిస్తాయని వివరిస్తున్నారు.ఈ జాగ్రత్తలు తీసుకోవాలి: దగ్గు, జలుబు వంటి బారిన పడకుండా ఉండాలంటే కాలం మారిన వెంటనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. అవేంటంటే.దగ్గు, జలుబు వంటి మొదలైనప్పుడు మాత్రమే కాకుండా చలికాలం మొదలైనప్పటి నుంచే గోరువెచ్చని నీటిని తీసుకోవాలని సూచిస్తున్నారు.చలికాలంలో వేడి పాలను తాగాలని సూచిస్తున్నారు. నార్మల్‌గా కాకుండా అందులో కొంచెం శొంఠి పొడి వేసి మరిగించి ఆ తర్వాత మిరియాల పొడి, బెల్లం వేసుకుని తాగినా మంచి ఫలితం కనిపిస్తుందని చెబుతున్నారు.కఫం పెరగకుండా ఉండే పదార్థాలను(తీపి, పులుపు) తీసుకోకూడదని సూచిస్తున్నారు.చలికాలంలో దగ్గు, జలుబుతో బాధపడేవారు పెరుగు మానేసి, దాని బదులు పల్చటి మజ్జిగ తీసుకోవాలంటున్నారు.మధ్యాహ్నం తిన్న తర్వాత నిద్రపోకూడదని, ఇది కఫం పెరిగేందుకు దోహదపడుతుందని చెబుతున్నారు. కాబట్టి తిన్న తర్వాత నిద్రపోకుండా ఉండటమే మంచిదంటున్నారు.3 లేదా 4 తులసి ఆకులను రోజూ తినడం అలవాటు చేసుకోవాలంటున్నారు.

దగ్గు, జలుబును తగ్గించే పథ్యాహారం

కావాల్సిన పదార్థాలు

వెదురు ఉప్పు - 80 గ్రాములు యాలకులు -40 గ్రాములు దాల్చిన చెక్క - 20 గ్రాములు పిప్పళ్లు - 10 గ్రాములు పటిక బెల్లం - 150 గ్రాములు

తయారీ విధానం

ముందుగా యాలకులు, దాల్చిన చెక్క, పిప్పళ్లు, పటిక బెల్లాన్ని పైన చెప్పిన కొలతల ప్రకారం తీసుకుని విడివిడిగా మెత్తని పొడిలా గ్రైండ్ చేసి తీసుకోవాలి.ఒక బౌల్‌లోకి వెదురు ఉప్పు, యాలకుల పొడి, దాల్చినచెక్క పొడి, పిప్పళ్ల చూర్ణం వేసి అన్నింటినీ మిక్స్ చేసుకోవాలి.ఆ తర్వాత పటిక బెల్లం పొడి వేసి మరోసారి కలుపుకుంటే దగ్గు, జలుబును తగ్గించే ఔషధం రెడీ అయినట్లే.ఎలా తీసుకోవాలి: దగ్గు, జలుబుతో బాధపడుతున్న వారు మూడు పూటలా ఈ ఔషధాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు. అయితే ఎంత పరిమాణంలో తీసుకోవాలి అంటే, అది వయసును బట్టి ఉంటుందని చెబుతున్నారు. ఈ క్రమంలోనే పెద్దలతై 1 చెంచా, పిల్లలు అర చెంచా చొప్పున మూడు పూటలు తీసుకుని చేతిలో వేసుకుని



నాలుకతో కొద్దికొద్దిగా చప్పరించుకుంటూ తినాలని ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ గాయత్రీ దేవీ చెబుతున్నారు.

ప్రయోజనాలివే

వెదురు ఉప్పు: దీనికి కఫ దోషాన్ని తగ్గించే గుణం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. ఇంకా కఫాన్ని తగ్గించడంతో పాటు గొంతులో వచ్చే ఇబ్బందులను తొలగిస్తుందని అంటున్నారు.పిప్పళ్లు: కారంగా ఉండే ఈ పిప్పళ్లు కఫాన్ని తగ్గిస్తాయని చెబుతున్నారు. ఇది శరీరానికి వేడి చేయకుండా మంచి టానిక్‌లాగా పనిచేస్తుందని అంటున్నారు.యాలకులు: దీనికి కఫ దోషాన్ని తగ్గించే గుణం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. ఇంకా గొంతులోని అలర్జీలను తగ్గిస్తుందని అంటున్నారు. దీంతో పాటు జీర్ణశక్తిని మెరుగుపరుస్తుందని వివరిస్తున్నారు.దాల్చిన చెక్క: శరీరంలోని ఇన్‌ఫెక్షన్లు తగ్గించడంలో దాల్చిన చెక్క ఎంతగానో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. కఫాన్ని తగ్గించడంతో పాటు జీర్ణశక్తిని పెంచుతుందని వివరిస్తున్నారు.పటిక బెల్లం: ఇది తీయగా ఉన్నా.. గొంతులోని కఫాన్ని తగ్గించే గుణం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.

పల్లీలు తింటే అల్జీమర్స్ ముప్పు తగ్గుతుందా తాజా అధ్యయనం ఏం చెబుతోంది

60-75 ఏళ్ల వయసున్న 31 మందిపై పరిశోధన

16 వారాల పాటు రోజూ 60 గ్రాముల పల్లీలు ఇచ్చి పరిశీలన

జ్ఞాపకశక్తికి సంబంధించిన మెదడు భాగాల్లో ఇన్సులిన్ స్పందన మెరుగుపడినట్లు వెల్లడి

పల్లీల్లో ఆరోగ్యానికి ఉపయోగపడే పలు పోషకాలు ఉన్నట్లు చెప్పిన నిపుణులు

గత అధ్యయనంలో మెదడుకు రక్తప్రసరణ, మాటల జ్ఞాపకశక్తి మెరుగుదల గుర్తింపు



రోజూ పల్లీలు (వేరుశనగ పప్పు) తినడం వల్ల వయసు పెరిగే కొద్దీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కొంత ప్రయోజనం ఉండొచ్చని తాజా అధ్యయనం సూచిస్తోంది. ఉప్పు కలపకుండా, పొట్టుతో వేయించిన పల్లీలను రోజూ తీసుకున్న వృద్ధుల్లో జ్ఞాపకశక్తికి సంబంధించిన మెదడు భాగాల్లో ఇన్సులిన్‌కు స్పందించే సామర్థ్యం మెరుగుపడినట్లు పరిశోధకులు గుర్తించారు. అయితే పల్లీలు తినడం వల్ల అల్జీమర్స్ వ్యాధి రాకుండా నివారించవచ్చని ఈ అధ్యయనం నిరూపించలేదు. నెదర్లాండ్స్‌లోని మాస్ట్రిక్ట్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్ పరిశోధకులు 60 నుంచి 75 ఏళ్ల మధ్య వయసున్న 31 మంది ఆరోగ్యవంతులపై ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో పాల్గొన్నవారు 16 వారాల పాటు రోజూ 60 గ్రాముల పల్లీలు తిన్నారు. ఇవి ఉప్పు కలపకుండా, పొట్టుతో వేయించిన పల్లీలు. మరో దశలో పల్లీలు తినకుండా ఉన్నప్పుడు వచ్చిన ఫలితాలతో పరిశోధకులు పోల్చారు. ఈ అధ్యయన ఫలితాలు ఫుడ్ అండ్ ఫంక్షన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. మెదడులో జ్ఞాపకశక్తికి సంబంధించిన హిప్పోకాంపస్ సహా కొన్ని ప్రాంతాల్లో ఇన్సులిన్‌కు స్పందించే తీరులో మార్పులు కనిపించాయి. సాధారణంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇన్సులిన్ కీలక పాత్ర పోషిస్తుంది. మెదడులోనూ నాడీకణాల పనితీరు, జ్ఞాపకశక్తి, ఇతర మానసిక ప్రక్రియలకు ఇది తోడ్పడుతుంది. వయసు పెరిగే కొద్దీ మెదడు ఇన్సులిన్‌కు స్పందించే సామర్థ్యం తగ్గడం, జ్ఞాపకశక్తి క్షీణతతో సంబంధం కలిగి ఉండొచ్చని పరిశోధకులు వివరిస్తున్నారు. పల్లీల్లో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ప్రొటీన్లు, పీచు పదార్థం, విటమిన్లు, ఖనిజాలు, ఇతర జీవక్రియాశీల పదార్థాలు ఉంటాయి. వీటిలోని ఎల్-అర్జినిన్ అనే అమైనో ఆమ్లం శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ తయారీకి ఉపయోగపడుతుంది. ఇది రక్తనాళాల పనితీరుకు తోడ్పడుతుంది. ఈ పోషకాల కలయిక మెదడు ఆరోగ్యానికి ప్రయోజనం కలిగించి ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇదే పరిశోధక బృందం 2025లో ప్రచురించిన మరో అధ్యయనంలోనూ 16 వారాల పాటు పల్లీలు తిన్నవారిలో మెదడుకు రక్తప్రసరణ 3.6 శాతం పెరగడం, మాటల ద్వారా సమాచారాన్ని గుర్తుంచుకునే సామర్థ్యం 5.8 శాతం మెరుగుపడటం గమనించారు. అయితే తాజా అధ్యయనంలో పాల్గొన్నవారి సంఖ్య తక్కువ. మెదడులో ఇన్సులిన్ స్పందన మెరుగుపడిందన్న ఫలితం ఆధారంగా అల్జీమర్స్ వ్యాధి ముప్పు తగ్గుతుందని నిర్ధారించలేం. దీన్ని స్పష్టం చేసేందుకు పెద్ద సంఖ్యలో పాల్గొనేవారితో, ఎక్కువకాలం పరిశోధనలు జరగాల్సి ఉంది. పల్లీలు ఆరోగ్యకరమైన ఆహారంలో భాగం కావచ్చు. కానీ వాటిని తినడం ఒక్కటే అల్జీమర్స్ నివారణకు మార్గం కాదు.

జొమాటో ఫౌండర్ కొత్త డివైజ్ 'టెంపుల్'.. మెదడు ఆరోగ్యాన్ని నిజంగా కొలుస్తుందా

జొమాటో ఫౌండర్ దీపిందర్ గోయల్ 'టెంపుల్' అనే కొత్త వేరబుల్ ఆవిష్కరణ

మెదడు ఆరోగ్యాన్ని ట్రాక్ చేస్తుందని చెబుతున్న ఈ డివైజ్ ధర రూ.85,000

దీని శాస్త్రీయ ఆధారాలపై సందేహాలు వ్యక్తం చేస్తున్న వైద్య నిపుణులు

ఇది వైద్య పరికరం కాదని, కేవలం వెల్నెస్ ఉత్పత్తి మాత్రమేనని గోయల్ స్పష్టత

గ్యాడ్జెట్లపై కాకుండా జీవనశైలిపై దృష్టి పెట్టాలని నిపుణుల సూచన





ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ ఆవిష్కరించిన 'టెంపుల్' అనే కొత్త వేరబుల్ పరికరం టెక్నాలజీ, వైద్య వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. మెదడు పనితీరుకు సంబంధించిన మెట్రిక్స్‌ను ట్రాక్ చేస్తుందని చెబుతున్న ఈ డివైజ్, హెల్త్ ట్రాకింగ్ గ్యాడ్జెట్లపై ప్రజలు ఎంతవరకు ఆధారపడాలనే ప్రశ్నను మరోసారి తెరపైకి తెచ్చింది. వైద్యులు మాత్రం ఇలాంటి పరికరాల విషయంలో అచితూచి వ్యవహరించాలని హెచ్చరిస్తున్నారు.

ఏమిటీ 'టెంపుల్' డివైజ్

నుదుటిపై కణత వద్ద ధరించే ఈ పరికరం ధరను రూ.85,000గా నిర్ణయించారు. ఇది కాంతి ఆధారిత సెన్సార్ల సహాయంతో రక్త ప్రవాహానికి సంబంధించిన సంకేతాలను పర్యవేక్షిస్తుంది. దీని ద్వారా మెదడు పనితీరు, ఆరోగ్యానికి సంబంధించిన కీలక వివరాలు తెలుసుకోవచ్చని దీని రూపకర్తలు చెబుతున్నారు. ముఖ్యంగా 'బ్రెయిన్‌ఫ్లో' అనే ఒక ప్రత్యేక మెట్రిక్‌ను ఇది అందిస్తుందని పేర్కొంటున్నారు. ఈ ఏడాది నవంబర్ నెలల్లో డెలివరీ చేయనున్నారు.

వేరబుల్స్‌పై నిపుణుల అభిప్రాయం

ఇటీవలి కాలంలో స్టెప్స్, హార్ట్ రేట్, నిద్ర వంటివి ట్రాక్ చేసే హెల్త్ గ్యాడ్జెట్ల వాడకం విపరీతంగా పెరిగింది. అయితే, ఈ పరికరాలు కేవలం మన రోజువారీ అలవాట్లపై అవగాహన పెంచుతాయే తప్ప, వాటివల్ల ఆరోగ్యం మెరుగైపోదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. "చాలామంది తమ స్టెప్ కౌంట్, నిద్రపోయే గంటలు వంటి వివరాలు తెలుసుకుంటారు. కానీ, ఈ నంబర్లు తెలుసుకోవడం వేరు, ఆరోగ్యంగా ఉండటం వేరు" అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా నిద్ర స్కోర్‌ల వంటి వాటిపై అతిగా దృష్టి పెట్టడం వల్ల కొందరిలో ఆందోళన పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

'టెంపుల్' శాస్త్రీయతపై సందేహాలు

'టెంపుల్' డివైజ్ పనితీరు, దాని శాస్త్రీయతపై పలువురు వైద్య నిపుణులు సందేహాలు లేవనెత్తుతున్నారు. ఈ పరికరం తల పైచర్మం (స్కాల్ప్)కు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళం నుంచి సిగ్నల్స్ తీసుకుంటుందని, దీనివల్ల మెదడులోని రక్త ప్రవాహాన్ని కచ్చితంగా అంచనా వేయలేమని నిపుణులు వాదిస్తున్నారు. ఈ పరికరానికి సంబంధించి స్వతంత్ర క్లినికల్ ఆధారాలు కూడా పరిమితంగానే ఉన్నాయని విమర్శకులు అంటున్నారు.

దీపిందర్ గోయల్ స్పందన

ఈ విమర్శలపై దీపిందర్ గోయల్ స్పందించారు. 'టెంపుల్' అనేది ఒక వెల్నెస్ ఉత్పత్తి మాత్రమేనని, దీనిని వైద్య పరికరంగా చూడకూడదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై వ్యక్తిగతంగా, కంపెనీ పరంగా భారీగా పెట్టుబడి పెట్టామని, ప్రాథమికంగా తాము జరిపిన అధ్యయనాల్లో ఇది కొన్ని పరిస్థితుల్లో మెరుగైన ఫలితాలు ఇచ్చిందని ఆయన వివరించారు. ఏదేమైనా వేరబుల్ పరికరాలు కేవలం అవగాహన కోసమేనని, వాటి రీడింగుల ఆధారంగా స్వంత వైద్యం చేసుకోవద్దని నిపుణులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలి. సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగినంత నిద్ర, ఒత్తిడి నిర్వహణ వంటి ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, కేవలం యాప్‌లలోని స్కోర్‌లతో కాదని వారు స్పష్టం చేస్తున్నారు.

తెరపైకి ఫోన్ పే ఐపీఓ.. వేల కోట్లే టార్గెట్..!



వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫోన్‌పే, ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ప్రక్రియను తిరిగి ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆర్థిక సంవత్సరం 2027 నాల్గో త్రైమాసికంలో దాదాపు వి12-15 బిలియన్ల విలువతో లిస్టింగ్ చేయాలని చూస్తున్నట్లు ఈ చర్చల గురించి తెలిసిన బ్యాంకర్లు పేర్కొన్నారు. ఈ మొబైల్ చెల్లింపుల దిగ్గజం రెండు వారాల్లో సవరించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. భౌగోళిక రాజకీయ పరిస్థితి, పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను కారణంగా చూపుతూ ఈ ఏడాది ప్రారంభంలో కంపెనీ ఐపీఓ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసింది. భారత ఇ-కామర్స్ రంగాన్ని పునర్ని ర్వచించి, దశాబ్దకాలం పాటు అగ్రస్థానంలో కొనసాగిన ఫ్లిప్‌కార్ట్ సీఈఓ కళ్యాణ్ కృష్ణమూర్తి రాజీనామా చేసిన రోజునే వాల్‌మార్ట్ యాజమాన్యంలోని మరో కంపెనీ ఫ్లిప్‌కార్ట్‌లో కూడా పెద్ద గందరగోళం నెలకొన్న తరుణంలో ఈ వార్త వచ్చింది. ఆసక్తికరంగా ఫోన్‌పే ఒక ప్రత్యేక చెల్లింపుల సంస్థగా విడిపోవడానికి ముందు ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌లో భాగంగా ఉండేది. ఈ ఐపీఓ ద్వారా కేవలం ఓఎఫ్ఎస్ లేదా ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో దాదాపు రూ. 12,000 కోట్లు (వి1.3 బిలియన్లు) సమీకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. కంపెనీ తన టోప్‌లైన్‌ను 40 శాతం పెంచుకుం టోందని, దాని క్రెడిట్ వ్యాపారం ఏటా 100 శాతం వృద్ధి చెందుతోందని బ్యాంకర్లు పేర్కొన్నారు. గ్రే మార్కెట్ ప్రీమియం ప్రచురించవద్దన్న సెబీ.. ఎందుకంటే..! ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో ఫోన్‌పే నికర లాభదాయకతను సాధించగలిగిందని చెబుతున్నారు. ఇది మునుపటి అంచనాలతో పోలిస్తే కంపెనీకి అధిక విలువను పొందడంలో సహాయపడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. "ఫోన్‌పే ఆదాయం పేటీఎం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. నికర లాభదాయకత, ప్రస్తుతం దాదాపు వి11 బిలియన్ల విలువ కలిగిన లిస్టెడ్ ప్రత్యర్థి పేటీఎం కంటే కంపెనీకి అధిక విలువను పొందడంలో సహాయపడుతుంది" అని నిపుణులు పేర్కొన్నారు. మ్యూచువల్ ఫండ్‌లు, ఇతర పెట్టుబడి సంస్థలు కంపెనీకి 10 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువ ఇవ్వడానికి సుముఖంగా లేకపోవడంతో, ఆ కంపెనీ ఐపీఓ ప్రక్రియను నిలిపివేసిందని తెలుస్తోంది. ఫోన్ పే తన ఏకీకృత ఆదాయంలో 11 శాతం వృద్ధిని నమోదు చేసింది. 26లో ఈ ఆదాయం రూ. 7,920 కోట్లకు చేరుకోగా, 25లో ఇది రూ. 7,115 కోట్లుగా ఉంది. అదే సమయంలో, కంపెనీ ఏకీకృత నికర నష్టం 62 శాతం పెరిగి, 26లో రూ. 2,792 కోట్లకు చేరుకుంది 25లో ఈ నష్టం రూ. 1,727 కోట్లుగా ఉండేది. దేశంలోనే అతిపెద్ద డిజిటల్ చెల్లింపుల సంస్థ అయిన ఫోన్ పే, యూపీఐ చెల్లింపుల విభాగంలో 45 శాతానికి పైగా మార్కెట్ వాటాను కలిగి ఉంది. వీటితో పాటు, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ యాప్ రుణ వేదిక, బీమా పాలసీల విక్రయం వంటి మరికొన్ని వ్యాపార విభాగాలను కూడా ఈ సంస్థ నిర్వహిస్తోంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనిం చగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

నేడు బ్యాంకు ఖాతాల్లో రూ.2 వేలు జమ..!



తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల పథకంలో భాగంగా కొత్తగా 4.5 లక్షల మందికి పెన్షన్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. కొత్తగా మంజూరైన 4.5 పింఛన్ దారులతో పాటు పాత పింఛన్ దారులకు ఈ రోజు డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నిర్వహించే బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిధుల విడుదలను అధికారికంగా ప్రారంభిస్తారు. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెబుతున్నారు. కొత్తగా 4,63,857 చేయూత పెన్షన్లు డబ్బులు జమ చేయనుండగా.. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. పింఛన్లలో వితంతువులు ఎక్కువగా ఉన్నారు. మొత్తం కొత్త లబ్ధిదారుల్లో దాదాపు 60 శాతం అంటే 2,77,894 మంది వితంతువులకు ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసింది. 1,00,224 మంది దివ్యాంగులకు కొత్త పింఛన్లు ఇచ్చింది. 53,844 మంది ఒంటరి మహిళలు, 27,444 మంది గీత కార్మికులు, 4,451 మంది చేనేత కార్మికులకు కొత్త పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. కొత్త పింఛన్ల మంజూరులో హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా 35,730 పింఛన్లు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా 30,232, నల్గొండ జిల్లా 26,546, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 25,671, ఖమ్మం జిల్లాకు 22,801 పెన్షన్లు వచ్చాయి. అత్యల్పంగా ములుగు జిల్లాలో కేవలం 4,087 కొత్త పింఛన్లు మాత్రమే ఇచ్చారు. వితంతు పింఛన్లు 24,956, ఒంటరి మహిళా పించన్లు-4,714 హైదరాబాద్‌లోనే అత్యధికంగా వచ్చాయి. హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. అందుబాటులోకి మరో చెరువు..! దివ్యాంగుల పించన్లు(7,007), గీత కార్మికుల పించన్ల (3,492) లో నల్గొండ జిల్లా మొదటి స్థానంలో నిలవగా, చేనేత కార్మికుల పింఛన్లు యాదాద్రి భువనగిరి (932), రాజన్న సిరిసిల్ల (910) జిల్లాల్లో ఎక్కువగా వచ్చాయి. అచ్చంపేట సభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా లాంఛనంగా ప్రారంభించనున్నారు. వాస్తవానికి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19నే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని భావించినప్పటికీ, అదే రోజు ఇందిరమ్మ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించే ప్రణాళిక కారణంగా దీనిని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఒకే రోజు రెండు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎన్నో ఏళ్లు పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నవారి కోరిక నిరవేరబోతుంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. అందుబాటులోకి మరో చెరువు..!



హైదరాబాద్ లో చెరువుల పునరుద్ధరణ వేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే పలు చెరువులను పునరుద్ధరించిన హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ సంస్థ (హైడ్రా) తన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా పునరుద్ధరించిన సున్నం చెరువు పునరుద్ధరించనుంది. ఈ చెరువును అతి త్వరలో ప్రారంభించనుంది. డిసెంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ చెరువును ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలోనే, హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ నవంబర్ 25, బుధవారం సాయంత్రం అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఆయన చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన కంచె, నడకదారి, కట్టను పరిశీలించారు. ఆయన చెరువు పక్కన నిర్మించిన వ్యూపాయింట్‌ను సందర్శించి, పార్కులు, పిల్లల ఆట స్థలాలు, ఓపెన్ జిమ్‌ను కూడా తనిఖీ చేశారు. ఆయన వెంట హైడ్రా అదనపు కమిషనర్ డి. ఆనంద్ కుమార్, హైడ్రా ఏసీపీ తిరుమాల్, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. 14 ఎకరాలకు కుదించబడిన సున్నా చెరువు ఒకప్పుడు కలుషితమైన జలాశయంగా ఉండేది. హైడ్రా ఆక్రమణలను తొలగించి దానిని 32 ఎకరాలకు విస్తరించింది. ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలోని ఆక్రమణల తొలగించారు. ఈ సందర్భంగా నిరసనలు, ఆందోళనలు కూడా జరిగాయి. ఈ చెరువు ఇప్పుడు ఒక వినోద ప్రదేశంగా రూపాంతరం చెందింది. శ్రీశ్రీంశీ =ఝుఎ హైదరాబాద్ రియల్ ఎస్టేట్.. ఏడాదిలో రూ. 20 లక్షలు పెరిగిన ప్రాపర్టీ ధరలు.. కారణం ఏంటంటే.. చెరువు ప్రవేశ, నిష్క్రమణ కాలువలకు మరమ్మతులు చేయడం చేశారు. గుట్టల బేగంపేట, నవభారత్ నగర్, పొరుగు ప్రాంతాలను వరదల నుంచి రక్షించడంలో సహాయపడింది. దీని నిల్వ సామర్థ్యం 47.58 మిలియన్ లీటర్ల నుండి 200 మిలియన్ లీటర్లకు పెరిగింది. అదే సమయంలో నీటి విస్తీర్ణం తొమ్మిది ఎకరాల నుంచి 16 ఎకరాలకు పైగా పెరిగింది. తాజాగా హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తి పరిరక్షణ సంస్థ (హైడ్రా) నవంబర్ 25, బుధవారం నాడు, ఖజాగూడలో దాదాపు రూ. 70 కోట్ల విలువైన 3,500 చదరపు గజాల పార్క్ భూమిని పరిరక్షించింది. ఈ 25 ఎకరాల భూమిలో 262 ప్లాట్లు ఉన్నాయి. రెండు ప్రదేశాలలో మొత్తం 5,870 చదరపు గజాలను ఖాళీ స్థలంగా ఉంచారు. 700 చదరపు గజాల స్థలంలో ఒక ఆలయం నిర్మించారు. మరో 1,000 చదరపు గజాల స్థలం ఆక్రమణ వివాదాన్ని ఎదుర్కొంటోంది. ఇది ప్రస్తుతం కోర్టులో పెండింగ్‌లో ఉంది. స్థానిక ఫిర్యాదుల మేరకు, హైడ్రా అధికారులు ఆ స్థలాన్ని తనిఖీ చేసి, దానిని ప్రభుత్వ భూమిగా ప్రకటించి, కంచె వేశారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఏఐ ప్రభావం: ఐటీ ఉద్యోగాలు, ఫ్రెషర్లకు భారీ దెబ్బ!



దేశంలోనే అత్యధికంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను తయారుచేసే రాష్ట్రాల్లో తమిళనాడు ముందుంటుంది. కానీ, ఇప్పుడు అక్కడి కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు భారీగా దెబ్బతిన్నాయన్న విషయం వెలుగులోకి వచ్చింది. సాధారణంగా తమిళనాడు కాలేజీల్లో ఐటీ కంపెనీల ప్లేస్‌మెంట్లు జోరుగా ఉంటాయి, కానీ ఈ ఏడాది పరిస్థితి తలకిందులైంది. ఐటీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకం వేగంగా పెరుగుతుండటంతో, తమిళనాడులోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫ్రెషర్ల నియామకాలు 20% వరకు పడిపోయాయని 'మిర్రర్ నౌ' నివేదిక వెల్లడించింది. ఇకపై కేవలం బేసిక్ కోడింగ్ నైపుణ్యాలు ఉంటే ఉద్యోగాలు రావని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో ఏఐ రూపొందించిన కోడింగ్‌ను సరిచూడటం, క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడం, డేటాను విశ్లేషించడం వంటి నైపుణ్యాలు ఉన్న విద్యార్థుల కోసమే కంపెనీలు ఎదురుచూస్తాయని విద్యావేత్తలు, ఇండస్ట్రీ నిపుణులు చెబుతున్నారు. ఏఐ దెబ్బ: ఐటీ షేర్లు కుప్పకూలాయి, మీ ఉద్యోగం సేఫేనా కోడింగ్ రాయడం, టెస్టింగ్ చేయడం వంటి పనులను కంపెనీలు ఇప్పటికే ఏఐ టూల్స్‌తో ఆటోమేట్ చేశాయి. అందుకే, గతేడాదితో పోలిస్తే ఈసారి ప్రముఖ ఐటీ కంపెనీల్లో ఫ్రెషర్ల నియామకాలు 20% కంటే ఎక్కువగా తగ్గినట్లు ఆ నివేదిక పేర్కొంది. అన్నా యూనివర్సిటీలో గతేడాది నవంబర్ నాటికి సాఫ్ట్‌వేర్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ విభాగాల్లో 498 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందగా, ఈ ఏడాది ఆ సంఖ్య 416కి పడిపోయింది. ఏఐ ప్రభావంతో ఐటీ కంపెనీల్లో ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలు తగ్గిపోయాయని, అందుకే విద్యార్థులతో పాటు అధ్యాపకులకు కూడా ఏఐ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాలని యోచిస్తున్నట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఏఐ స్టాక్స్: చైనా మార్కెట్‌లో భారీ పతనం వెనుక షాకింగ్ నిజం! హిందుస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో కూడా ఐటీ ప్లేస్‌మెంట్లు గతేడాదితో పోలిస్తే 10% నుంచి 15% వరకు తగ్గాయి. 'మిర్రర్ నౌ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ సంస్థ వైస్-ఛాన్సలర్ మాట్లాడుతూ.. ఏఐ వల్ల ఐటీ ఉద్యోగాలు పూర్తిగా పోవని, కానీ ఉద్యోగాల స్వరూపం మారుతోందని అన్నారు. సంక్లిష్టమైన వ్యవస్థలను అర్థం చేసుకుని, వ్యాపార సమస్యలను పరిష్కరించగల గ్రాడ్యుయేట్ల కోసం కంపెనీలు చూస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఐటీ కంపెనీల్లో ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలు మాయం కాలేదు, కానీ వాటికి కావాల్సిన అర్హతలు పెరిగాయి. గతంలో విద్యార్థులను ఉద్యోగంలోకి తీసుకున్నాక, కొన్ని నెలల పాటు శిక్షణ ఇచ్చి ఆ తర్వాతే అసలు పని అప్పగించేవారు. కానీ ఇప్పుడు, ఉద్యోగంలో చేరిన మొదటి రోజు నుంచే పూర్తిస్థాయిలో పనిచేయాలని కంపెనీలు ఆశిస్తున్నాయని నిపుణులు వివరిస్తున్నారు. ఏఐ నైపుణ్యాలు కేవలం ఐటీ ఉద్యోగాలకే పరిమితం కాదు. మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు కూడా తమ కోర్ సబ్జెక్టులతో పాటు ఏఐని ఎలా ఉపయోగించాలో తెలిస్తేనే ఉద్యోగావకాశాలు లభిస్తాయని విద్యా, ఉపాధి రంగ నిపుణులు తేల్చిచెబుతున్నారు.

సీఐఈ పథకంతో పాటు పోస్టాల్ అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం..!



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గం సమావేశం అయింది. రూ.11,000 కోట్ల ఆర్థిక వ్యయంతో నిర్మాణ, మౌలిక సదుపాయాల పరికరాల పథకం పథకానికి ఆమోదం తెలిపింది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అమలు చేయనున్న ఈ పథకంలో భాగంగా దేశీయ తయారీని ప్రోత్సహించడం, దేశంలో ప్రత్యేక పరీక్షా సదుపాయాన్ని ఏర్పాటు చేయడం, తద్వారా స్వీయ-విశ్వాసాన్ని పెంపొందించడం, గ్లోబల్ మార్కెట్‌లో భారతదేశాన్ని కీలక స్థానంలో ఉంచడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత రూ.1,141 కోట్ల వ్యయంతో కేంద్ర రంగ పథకం "పోస్టల్ ఆపరేషన్స్" కొనసాగింపునకు ఆమోదం తెలిపింది. ఈ పథకం పోస్టల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, దేశవ్యాప్తంగా లాజిస్టిక్స్, ఇ-కామర్స్, డిజిటల్ సర్వీస్ డెలివరీని ప్రోత్సహించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని 1,49,655 పోస్టాఫీసులతో సహా 1.65 లక్షల పోస్టాఫీసులతో కూడిన ప్రపంచంలోని అతిపెద్ద పోస్టల్ నెట్‌వర్క్‌లలో ఒకటైన ఇండియా పోస్ట్ మెయిల్, పార్సెల్‌లు, బ్యాంకింగ్, బీమా, ఇతర పౌర-కేంద్రీకృత సేవలను అందిస్తోంది. ప్రధాన పోస్టల్ కార్యకలాపాలతో పాటు, ఇండియా పోస్ట్ పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంక్ , ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధార్ నమోదు, నవీకరణ వంటి కార్యక్రమాల ద్వారా విస్తృత శ్రేణి ప్రజా సేవలను అందిస్తుంది. బంగారం ధరపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు.. మాట విన్నారు డబ్బు ఆదా చేశారు.. ఈ పథకం పోస్టల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆధునీకరించడం, చివరి-మైల్ డెలివరీని బలోపేతం చేయడం, లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఆర్థిక చేరికను ప్రోత్సహించడం, దేశవ్యాప్తంగా కస్టమర్-సెంట్రిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరచనుంది. కామరాజర్ పోర్ట్ లిమిటెడ్ లో రెండవ కంటైనర్ టెర్మినల్ అభివృద్ధి కోసం ప్రతిపాదిత ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ ప్రాతిపదికన, జీఎస్టీతో సహా రూ.4,288.26 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, 18 మీటర్ల డిజైన్ డ్రాఫ్ట్‌తో, సంవత్సరానికి 20 లక్షల ట్వంటీ-ఫుట్ ఈక్వివలెంట్ యూనిట్స్ కంటైనర్లను నిర్వహించగల సామర్థ్యంతో 900 మీటర్ల పొడవైన కంటైనర్ టెర్మినల్‌ను రెండు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. అస్సాంలోని సిల్చార్, డౌలూలో రూ.2,014 కోట్ల అంచనా వ్యయంతో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా ఒక కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయడానికి ఆమోదం తెలిపింది. 16వ ఆర్థిక సంఘం కాలంలో (ఆర్థిక సంవత్సరం 2026-27 నుండి ఆర్థిక సంవత్సరం 2030-31 వరకు) కేంద్ర రంగ పథకమైన 'ఎస్టేట్స్ మేనేజ్‌మెంట్ స్కీమ్'ను కొనసాగించాలన్న తపాలా శాఖ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ పథకానికి ఐదేళ్ల కాలంలో మొత్తం రూ.1,491 కోట్లు కేటాయించారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

షాకింగ్ న్యూస్.. వారి రేషన్ కార్డులు రద్దు చేయనున్న కేంద్రం..!



దేశవ్యాప్తంగా కోట్లాది రేషన్ కార్డులు ఉన్నాయి. అయితే ఇందులో చాలా మంది అనర్హులకు రేషన్ కార్డులు ఇచ్చారు. 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నవారికి, ట్యాక్స్ పే చేస్తున్నవారికి కూడా రేషన్ కార్డులు ఉన్నాయి. దీనిపై కేంద్రం దృష్టి సారించింది. పారదర్శకంగా రేషన్ పథకాన్ని అమలు చేసేందుకు నిజమైన లబ్దిదారులకు మాత్రమే ప్రయోజనాలు అందించే దిశగా చర్యలు తీసుకోనుంది. ఇందులో భాగంగా అక్రమంగా రేషన్ కార్డు పొందినవారిని గుర్తించేందుకు సిద్ధమైంది. అక్రమ పద్ధతిలో రేషన్ కార్డు పొందిన వారి రేషన్ కార్డులు రద్దు చేయనున్నారు. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కలిసి అనర్హుల రేషన్ కార్డులు గుర్తించి ఏరి వేయనున్నారు. ఎవరి రేషన్ కార్డులు కట్ అవుతాయంటే.. ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లిస్తున్నవారు, కారు కలిగి ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు, అధిక ఆదాయం సంపాదిస్తున్నవారి రేషన్ కార్డులు రద్దు అయ్యే అవకాశం ఉంది. గతంలో రేషన్ కార్డు ఇవ్వడానికి కొన్ని నిబంధనలు ఉండేవి. గ్రాముల్లో 5 ఎకరాల లోపు ఉన్నవారికి రేషన్ కార్డులు ఇచ్చేవారు. నగరాల్లో 100 గజాల కంటే తక్కువ స్థలం ఉన్నవారికి రేషన్ కార్డులు ఇచ్చారు. అయితే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు అందరికీ రేషన్ కార్డులు ఇచ్చారు. దీంతో ప్రభుత్వ పథకాలు దుర్వినియోగం అయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో కరెంట్ సరఫరాపై ఆందోళన.. శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రంలో భారీగా తగ్గిపోయిన ఉత్పత్తి.. పలు పథకాల్లో అనర్హుల వల్ల అర్హులు నష్టపోతున్నారు. ఉచిత బియ్యం నుంచి ఆరోగ్య బీమా వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు పొందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అయింది. ప్రభుత్వ పథకాలు పొందేందుకు కొంతమంది అనర్హులు రేషన్ కార్డు వివిధ మార్గాల్లో పొందినట్లు కేంద్రం దృష్టికి వెళ్లింది. ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించేవారితో పాటు ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఉచిత రేషన్ ప్రయోజనాలను పొందుతున్నట్లు సర్వేలో బయట పడింది. అలాగే కారు ఉన్నవారు, ఏసీ సౌకర్యం కలిగిన వారు కూడా ఉచిత రేషన్ పొందుతున్నట్లు క్షేత్రస్థాయి అధ్యయనంలో తేలింది. దీంతో రేషన్ కార్డుల జారీలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలనకు శ్రీకారం చుట్టింది. మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించనుంది. ఈ సర్వేలో చాలామంది అనర్హులను గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచిత రేషన్ పొందుతున్న వారిలో 13.2 శాతం మంది అనర్హులు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ క్షేత్రస్థాయి సర్వేలో వెల్లడయింది. పశ్చిమ బెంగాల్ లో ఎక్కువగా రేషన్ కార్డు అనర్హులు ఉన్నట్లు గుర్తించారు. ఆ తర్వాత త్రిపురా, తమిళనాడు, మేఘాలయాలో అనర్హులను గుర్తించారు. తెలంగాణ, ఏపీలో కూడా అనర్హులను గుర్తించారు. వీరందరి రేషన్ కార్డులు రద్దు అయ్యే అవకాశం ఉంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.







99వ ఆస్కార్ రేసులో 'రామాయణం'..

'డ్యూన్ 3', 'అవెంజర్స్' సినిమాలతో పోటీ పడుతున్న ఇండియన్ ఎపిక్!

భారతీయ బ్లాక్ బస్టర్ 'రామాయణం' చిత్రం అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందిన ఈ ఇతిహాస చిత్రం 99వ అకాడమీ అవార్డుల (ఆస్కార్స్) విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో తదుపరి రౌండ్ ఓటింగ్‌కు ఎంపికైన టాప్-20 చిత్రాల జాబితాలో చోటు దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ 'వెరైటీ' వెల్లడించిన నివేదిక ప్రకారం, ఆస్కార్ విజువల్ ఎఫెక్ట్స్ బ్రాంచ్ ఎంపిక చేసిన 20 అత్యుత్తమ చిత్రాలలో 'రామాయణం' నిలవడం విశేషం. ఈ దశకు చేరుకున్న చిత్రాల వివరాలను అకాడమీ అధికారికంగా బయటపెట్టనప్పటికీ, 'రామాయణం' ముందడుగు వేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా వెల్లడైంది. ఈ ప్రతిష్టాత్మక విభాగంలో 'రామాయణం' చిత్రం ప్రపంచ స్థాయి హాలీవుడ్ దిగ్గజ సినిమాలతో గట్టి పోటీని ఎదుర్కొనబోతుంది. డ్యూన్: పార్ట్ త్రీ క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన ది ఒడిస్సీ అవెంజర్స్: డూమ్స్‌డే స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే సూపర్ గర్ల్ స్టార్ వార్స్: ది మాండలోరియన్ అండ్ గ్రోగు వంటి భారీ చిత్రాలు ఈ జాబితాలో ఉన్నాయి. వీటితో పాటు గాడ్జిల్లా మైనస్ జీరో, ప్రాజెక్ట్ హెయిల్ మేరీ, ది హంగర్ గేమ్స్ తదితర చిత్రాలు కూడా టాప్-20 రేసులో నిలిచాయి. ఈ 20 చిత్రాల నుంచి తదుపరి ఓటింగ్ ద్వారా 10 చిత్రాలతో కూడిన తుది షార్ట్‌లిస్ట్‌ను ఎంపిక చేస్తారు. ఈ 10 సినిమాల జాబితాను డిసెంబర్ 15న అధికారికంగా ప్రకటించనున్నారు. ఆ తర్వాత షార్ట్‌లిస్ట్ అయిన చిత్ర బృందాల ప్రజెంటేషన్ల ఆధారంగా అకాడమీ సభ్యులు ఓటు వేసి తుది నామినేషన్లను ఖరారు చేస్తారు. 99వ ఆస్కార్ అవార్డుల తుది నామినేషన్లను జనవరి 21న ప్రకటించనుండగా, మార్చి 14న హాలీవుడ్‌లోని డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతాదేవిగా సాయి పల్లవి, రావణాసురుడిగా రాకింగ్ స్టార్ యశ్, లక్ష్మణుడిగా రవి దూబే నటించి ప్రేక్షకులను మెప్పించారు. ఇప్పటికే ఈ చిత్రం రూ.1700 కోట్ల వసూళ్లను రాబట్టి దూసుకుపోతుంది.

'వారణాసి' రిలీజ్ డేట్ మారనుందా ..

ఏప్రిల్ నుంచి ఆగస్టుకు వాయిదా అంటూ ప్రచారం

సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'వారణాసి'పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ఆర్ఆర్ఆర్' వంటి గ్లోబల్ బ్లాక్‌బస్టర్ తర్వాత రాజమౌళి తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంతర్జాతీయ సినీ పరిశ్రమ కూడా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. మేకర్స్ ప్రకటించిన ప్రకారం 2027 ఏప్రిల్ 7న ఉగాది కానుకగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాల్సి ఉంది. అయితే తాజాగా ఈ సినిమా విడుదల తేదీ మారబోతోందంటూ ఫిల్మ్ నగర్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. 'వారణాసి' సినిమాకు సంబంధించిన భారీ విజువల్ ఎఫెక్ట్స్, సీజీ వర్క్ ఇంకా పూర్తి కావాల్సి ఉండటంతో ప్రకటించిన తేదీకి సినిమాను సిద్ధం చేయడం కష్టమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రాజమౌళి తన సినిమాల అవుట్‌పుట్ విషయంలో ఎక్కడా రాజీపడరు. ప్రతి సన్నివేశాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తారు. ఈ నేపథ్యంలో 'వారణాసి' విజువల్ ఎఫెక్ట్స్ పనుల కోసం మరింత సమయం తీసుకోవాలని ఆయన నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ కారణంగానే ఏప్రిల్ 7కు బదులుగా 2027 జులై 29, ఆగస్టు 5 లేదా ఆగస్టు 12 తేదీలను చిత్రబృందం పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ తేదీలపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. 'వారణాసి' విడుదల తేదీ మార్పు వెనుక ఒక ఆసక్తికరమైన కారణం ఉందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆగస్టు 9న మహేశ్ బాబు పుట్టినరోజు. ఈ నేపథ్యంలో ఆగస్టు 5 లేదా ఆగస్టు 12 తేదీల్లో సినిమాను విడుదల చేస్తే మహేశ్ పుట్టినరోజు వేడుకలతో పాటు థియేటర్లలోనూ భారీ సందడి ఉంటుందని రాజమౌళి భావిస్తున్నారట. అయితే సినిమా విడుదల తేదీ మార్పు వెనుక బాక్సాఫీస్, బిజినెస్ వ్యూహాలు కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. 'వారణాసి' భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న గ్లోబల్ ప్రాజెక్ట్. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయాలంటే సరైన సమయాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం.ఏప్రిల్ నెలలో విద్యార్థులకు పరీక్షలు ఉండటంతో పాటు ఐపీఎల్ సీజన్ కూడా కొనసాగుతుంది. ఈ సమయంలో ప్రేక్షకుల దృష్టి సినిమాలపై కొంత తగ్గే అవకాశం ఉంటుంది. అందుకే ఈ ప్రభావాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఆగస్టులో సినిమాను విడుదల చేస్తే బాక్సాఫీస్ వద్ద మెరుగైన ఫలితాలు సాధించవచ్చని మేకర్స్ భావిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది.



సంక్రాంతి బరిలో మెగాస్టార్ విశ్వంభర.. కాకాతో పోటీ తప్పదా?

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' గురించి మరోసారి ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఎన్నో ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమాపై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఒకప్పుడు చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా ప్రచారం పొందిన ఈ చిత్రం, టీజర్ విడుదలైన తర్వాత మాత్రం అనూహ్యంగా విమర్శలను ఎదుర్కొంది. ముఖ్యంగా టీజర్‌లో కనిపించిన గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ నాణ్యతపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరిగింది. దీంతో మేకర్స్ సినిమాకు సంబంధించిన సీజీ పనులను మరోసారి మెరుగుపరిచే పనిలో పడ్డారు. అప్పటి నుంచి సినిమా విడుదల తేదీపై రకరకాల వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. గతంలో 'విశ్వంభర' సినిమాను 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారంటూ వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఇదే సమయంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మరో చిత్రం 'కాకా' కూడా సంక్రాంతి విడుదలకు సిద్ధమవుతుండటంతో అభిమానుల్లో గందరగోళం మొదలైంది. 'కాకా' చిత్రాన్ని సంక్రాంతికే విడుదల చేస్తామని ఆ సినిమా మేకర్స్ పలుమార్లు స్పష్టం చేసారు. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా మరోసారి 'విశ్వంభర' సంక్రాంతి బరిలోకి దిగనుందంటూ మీడియా వర్గాల్లో కథనాలు వెలువడుతున్నాయి. ఎంత ఆలస్యమైనా ఈ సినిమాను సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. దీంతో మెగాస్టార్ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. ఒకవేళ 'విశ్వంభర', 'కాకా' రెండు సినిమాలు ఒకే పండుగ సీజన్‌లో విడుదలైతే బాక్సాఫీస్ వద్ద పరిస్థితి ఎలా ఉంటుందనే ఆసక్తి నెలకొంది. ఇప్పటికే 'విశ్వంభర' విడుదల విషయంలో పలుమార్లు వాయిదాల ప్రచారం జరగడంతో అభిమానులు అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు 'కాకా' సంక్రాంతి విడుదలపై చిత్రబృందం స్పష్టమైన వైఖరితో ఉందని వార్తలు వస్తుండటంతో ఏ సినిమా ఎప్పుడు విడుదలవుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై వచ్చే నెలలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని తాజా మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అప్పటివరకు మెగా అభిమానులు మరికొంత కాలం ఎదురుచూడక తప్పదు. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వంభర' ఒక భారీ సోషియో ఫాంటసీ చిత్రం. ఇందులో చిరంజీవి సరసన త్రిష కృష్ణన్ కథానాయికగా నటిస్తున్నారు. ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.





సినీ చరిత్రలో సరికొత్త అధ్యాయం..

ఏఐ నటుడితో లయన్స్‌గేట్ ప్లే 'ఏకలవ్య' వెబ్ సిరీస్!

సాంకేతిక విప్లవంలో భాగంగా కృత్రిమ మేధ సినీ పరిశ్రమ రూపురేఖలను వేగంగా మార్చేస్తోంది. ఇప్పటివరకు షూటింగ్, వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ వంటి సాంకేతిక విభాగాలకే పరిమితమైన ఏఐ వినియోగం, ఇప్పుడు ఏకంగా నటన రంగంలోకి అడుగుపెడుతూ సరికొత్త సంచలనానికి తెరతీసింది. ప్రముఖ ఓటీటీ వేదిక లయన్స్‌గేట్ ప్లే ఒక కృత్రిమ మేధ నటుడిని ప్రధాన పాత్రలో పెట్టి వెబ్ సిరీస్ నిర్మిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించి అందరిని షాక్‌కి గురిచేసింది మహాభారత ఇతిహాసంలోని అత్యంత శక్తివంతమైన ఏకలవ్యుడి పాత్ర ఆధారంగా ఈ సిరీస్ తెరకెక్కుతోంది. 'ఏకలవ్య' అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్టులో టైటిల్ రోల్‌ను పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సృష్టించారు. ఈ వర్చువల్ నటుడికి 'యుగ్ ఆర్.ఏఐ' అని నామకరణం చేయగా, తాజాగా ఆ పాత్ర రూపురేఖలను పరిచయం చేస్తూ మేకర్స్ ఒక ప్రత్యేక ప్రోమో వీడియోను విడుదల చేశారు. విలక్షణ దర్శకుడు విభు పురి ఈ ప్రతిష్ఠాత్మక వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాదిలో పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ సిరీస్ స్ట్రీమింగ్‌కు సిద్ధం కానుంది.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040